PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 341 | విజయవాడ, మంగళవారం 11 జులై 2023 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 11 July 2023 | Rs

5 విభాగాల్లో 73 నంది అవార్డులు

- అక్టోబరులో ఏడు రోజులు నాటకోత్సవాలు
- ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎమ్‌డి విజయ్‌కుమార్ రెడ్డి

లోపలి పేజీలో..

లక్ష్యసేన్ సాధించెన్..

కెనడా ఓపెన్ సూపర్-500 టైటిల్ కైవసం

లోపలి పేజీలో..

విజయవాడ ధర్నా చౌక్‌లో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు, (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

వేతన పెంపు రిటైర్‌మెంట్ బెనిఫిట్లు

నినదించిన అంగన్‌వాడీలు

- కలెక్టరేట్ల వద్ద 36 గంటల ధర్నా ప్రారంభం
- అక్కడే వంట, వార్పు

ప్రజాశక్తి- యంత్రాంగం

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు, ఆయాలు మంగళవారం కదంతొక్కారు. కోర్కెల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల వద్ద 36 గంటల ధర్నా చేపట్టారు. అక్కడే వంటావార్పు, రాత్రి బస చేశారు. నల్ల చీరలు ధరించి ధర్నాలో పాల్గొన్నారు. పలు జిల్లాల్లో వర్షాలను, ఇంకొన్ని జిల్లాల్లో ఎండలను సైతం లెక్క చేయకుండా వేలాది మంది తరలివచ్చారు. ఐసిడిఎస్‌కు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెంచాలని, తమకు తెలంగాణ కన్నా అదనంగా వేతనం చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్లు కల్పించాలని, ఎన్నికల సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాజకీయ, అధికారుల వేధింపులు ఆపాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, యూనిఫారం ఇవ్వాలని, విధి నిర్వహణలో మరణించిన అంగన్‌వాడీ కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలని నినాదాలు చేశారు. సిఐటియు, ప్రజా, కార్మిక సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

విజయవాడ ధర్నా చౌక్‌లో 36 గంటల దీక్షలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన మిగతా 2లో

ఉత్తరాదిలో వరద బీభత్సం

40 మంది మృతి | ఒక్క హిమాచల్‌లోనే 17 మంది చనిపోయారు

- కాగిత పడవల్లా కొట్టుకుపోతున్న వాహనాలు
- సైన్యం సాయం కోరిన పంజాబ్, హర్యానా
- మరికొన్ని రోజుల పాటు భారీ వర్షాలు : వాతావరణ శాఖ

హిమాచల్ ప్రదేశ్‌లోని మండిలో ఉగ్రరూపం దాల్చిన బియాస్ నది

న్యూఢిల్లీ : వర్షాలు, వరదలతో ఉత్తరాది విలవిలలాడుతోంది. వరుసగా మూడో రోజు సోమవారం కూడా ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, పంజాబ్,, జమ్ముకాశ్మీర్, ఉత్తరాఖండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఒక మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. గత మూడు రోజుల్లో వర్షాలు, వరదల్లో మొత్తం 40 మంది చనిపోయినట్లు అధికారులు తెలిపారు.. ఒక్క హిమాచల్‌ప్రదేశ్‌లోనే 17 మంది దాకా మృతి చెందారు. వరదల్లో కొట్టుకునిపోయినవారు కొందరైతే, కొండచరియలు విరిగి పడి ఇళ్లు కూలిన ఘటనల్లో మరి కొందరు మరణించారు. పలు చోట్ల రోడ్లు కొట్టుకుపోయాయి. వంతెనలు దెబ్బతినిపోయాయి. కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోలు వంటి వాహనాలు వరద నీటిలో కాగిత పడవల్లా కొట్టుకుపోతున్నాయి. ఇళ్లలోకి వరద నీరు చొచ్చుకు రావడంతో వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. జమ్ము కాశ్మీర్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో జనజీవనం అస్తవ్యస్తమైంది. రోడ్లు కొట్టుకుని పోవడం లేదా నీట మునగడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. దీని తీవ్రత హిమాచల్ ప్రదేశ్‌లో ఎక్కువగా ఉంది. ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన కులు, మనాలీలో వరద ఉధృతికి దుకాణాలు, కార్లు కొట్టుకుపోయాయి. రాష్ట్రంలో 17 మంది మరణించారని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రకటించారు. వచ్చే 24 గంటల వరకూ ప్రజలు ఇళ్లలోనే ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాలు కూడా వరద ధాటికి విలవిలాడుతున్నాయి. సహాయ కార్యక్రమాల నిర్వహణకు సైన్యాన్ని రప్పించారు. ఉత్తరాంఖడ్‌లో అన్ని నదులూ ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. ఉత్తరాదిలో మరికొన్ని రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సోమవారం తెలిపింది.

ఢిల్లీకి వరద హెచ్చరిక

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో యమున సహా పలు నదులు పొంగి పొర్లుతుండడంతో దేశ రాజధాని ఢిల్లీకి వరద హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం ఉదయం 8 గంటల సమయానికి ఢిల్లీలోని పాత రైల్వే బ్రిడ్జి వద్ద యమునా నది నీటి మట్టం 203.33 మీటర్లకు చేరుకుంది. హరియాణాలోని హతిన్‌కుండ్ బ్యారేజ్ నుంచి ఉదయం యమునా నదిలోకి 2.79లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో నీటిమట్టం ఒక్కసారిగా పెరిగింది.ఇప్పటికే 16 కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసింది.

మూక హత్యల నిరోధానికి తీసుకున్న చర్యలేంటి?

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించిన సుప్రీం కోర్టు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మత విద్వేషంతో ప్రేరేపించబడిన మూక హత్యలను అరికట్టేందుకు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో స్పష్టం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీం కోర్టు సోమవారం ఆదేశించింది. 2018 నుంచి జరిగిన మూకదాడులు, హత్యలకు సంబంధించి దాఖలైన ఫిర్యాదులు, ఎఫ్ఐఆర్‌లు, కోర్టుల్లో సమర్పించిన చలాన్‌లకు సంబంధించి సంవత్సరాల వారీగా డేటాను తనకు అందజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. సోమవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం. త్రివేదిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. ఈ విచారణలో '2018 జూలై 17న ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు నిర్దేశించిన చర్యలకు అనుగుణంగా డేటాను తయారు చేయడం కోసం హోం మంత్రిత్వ శాఖ రాష్ట్ర క్యాబినెట్‌ల విభాగాధిపతుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తుందని అటార్నీ జనరల్ తెలిపారు. 2018 జూలై 17 నాటి తీర్పు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నివారణ చర్యలను కూడా నివేదికలో పొందుపరచాలని ధర్మాసనం పేర్కొంది.

పిటిషనర్ తరపు న్యాయవాది ఆలం తన వాదనలు వినిపిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద హింసకు పాల్పడుతున్న గోగూండాలపై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలంటూ ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. గుజరాత్ జంతు సంరక్షణ చట్టం-1954లోని సెక్షన్ 12, మహారాష్ట్ర జంతు సంరక్షణ చట్టం-1976లోని సెక్షన్ 13, కర్ణాటక గోహత్య నిరోధక చట్టం-1964లోని సెక్షన్ 15లను రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి వాదనలు వినిపించారు.

సెప్టెంబరులో 'యువనాటక తరంగ్'

- తెలుగు రాష్ట్రాల్లోని కళాశాల, వర్సిటీల స్థాయిలో నిర్వహణ
- విజయవాడలో పోస్టర్ ఆవిష్కరణ

లోపలి పేజీలో..

పవన్‌కల్యాణ్‌కు మహిళా కమిషన్ నోటీసులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 30 వేలమంది మహిళలు మాయమయ్యారని, అందుకు వలంటీర్లే కారణమంటూ చేసిన వ్యాఖ్యలపై పది రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్‌కు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ సోమవారం నోటీసులు జారీ చేశారు. మహిళల భద్రతపై భీతిగొలిపే విధంగానూ, ఒంటరి మహిళల గౌరవానికి భంగం కలిగించే విధంగానూ మీ వ్యాఖ్యలు ఉన్నాయని మహిళా కమిషన్ నోటీసులో పేర్కొంది. 'ఎంతమంది ఒంటరి మహిళలను వలంటీర్లు సంఘ విద్రోహ శక్తులకు అప్పగించారని కేంద్రం మీకు చెప్పింది? ఇందుకు సంబంధించిన ఆధారాలు మీకు చూపారా? లేక నిరాధార ఆరోపణలతో మహిళలను భయభ్రాంతులకు గురిచేసే మాటలతో రాజకీయం చేసేందుకు మాట్లాడారా?' అని ప్రశ్నించింది. 'మీరు వ్యాఖ్యానించిన విధంగా మహిళల అదృశ్య లెక్కలు, ఆధారాలను 10 రోజుల్లోగా మహిళా కమిషన్‌కు మీరు కానీ, మీ ప్రతినిధి ద్వారా కానీ తెలియజేయాలి' అని పేర్కొంది.

ఆల్ డిక్సన్ కంపెనీని ప్రారంభించిన అనంతరం కార్మికులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి జగన్

పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

- వైఎస్ఆర్ జిల్లాలో ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

వైఎస్ఆర్ జిల్లాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడవ రోజు పర్యటనలో భాగంగా రూ.871 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సోమవారం ఉదయం వైఎస్ఆర్ జిల్లా వేంపల్లి మండలం ఇడుపులపాయ నుంచి ఆర్ట్స్ కళాశాల ప్రాంగణానికి వచ్చిన ఆయన జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో 45 నిమిషాలకు పైగా సమావేశమయ్యారు. అనంతరం ప్రత్యేక బస్సులో రాజీవ్ మార్గ్‌కు చేరుకున్నారు. అక్కడ రూ.5.67 కోట్ల వ్యయంతో నిర్మితమైన రాజీవ్ మార్గ్, రూ.1.37 కోట్ల వ్యయంతో నిర్మించిన రాజీవ్ పార్క్‌ను ప్రారంభించారు. రూ.20 కోట్లతో బుగ్గవంక ఫుట్ ఓవర్ బ్రిడ్జి, రూ.69.20 కోట్లతో మేజర్ స్ట్రోమ్ వాటర్ డ్రెయినేజీ, కడప పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించారు. కొప్పర్తి పారిశ్రామిక వాడలోని ఆల్ డిక్సన్ కంపెనీని ప్రారంభించారు. ఇందులోని సర్వెలెన్స్, డిజిటల్ రికార్డర్లు, లాప్‌టాప్ ఉత్పత్తుల తయారీ పనులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు కడప ఎయిర్‌పోర్టు నుంచి విజయవాడకు బయల్దేరారు.

ముఖ్యమంత్రి కడప నగర పర్యటన నేపథ్యంలో ప్రజాసంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. డివైఎఫ్ఐ నాయకులు డిఎం.ఓబులేసు, సిఐటియు నాయకులు సుంకర రవి, టిఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంట్ అధ్యక్షులు భరత్‌కుమార్, సిపిఐ నగర నాయకులు సుబ్బరాయుడు, పి.వి ప్రసాద్‌లను అరెస్టు చేసిన వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. సిఎం పర్యటన అనంతరం వారిని విడుదల చేశారు.

ఉమ్మడి పౌరస్మృతి ఆమోదించం

- ప్రజల మధ్య విభజన తెచ్చే చర్యలకు బిజెపి పాల్పడుతోంది : తెలంగాణ సిఎం కెసిఆర్

లోపలి పేజీలో..

'హృదయపూర్వం' అపూర్వం

- కేరళ డివైఎఫ్ఐకి ప్రపంచ ఖ్యాతి
- ఆస్పత్రుల్లో రోగుల బంధువులకు ఆరు కోట్ల ఆహార పొట్లాల పంపిణీ
- మానవత్వానికి సంకేతమని 'ది గార్డియన్' ప్రశంస

తాడేపల్లిలోని శుభమస్తు కళ్యాణ మండపంలో ఎఎన్ఎంలను నిర్బంధించిన పోలీసులు

సిఎం హామీని అమలు చేయమంటే అరెస్టులు

- 'జగనన్నకు చెబుదాం'లో వినతిపత్రాలిచ్చే స్వేచ్ఛ లేదా?
- మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల స్టేషన్లకు ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు
- సమస్య పరిష్కారానికి సిఎంతో మాట్లాడుతా : సజ్జల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'జగనన్నకు చెబుదాం' ప్రోగ్రామ్‌లో భాగంగా ముఖ్యమంత్రి కార్యాలయంలో తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రాలు ఇచ్చేందుకు 26 జిల్లాల నుంచి తాడేపల్లికి వచ్చిన నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఉద్యోగులను సోమవారం పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టు చేశారు. యూనియన్ నేతలను, జిల్లాల్లో యాక్టివ్‌గా ఉన్న సభ్యులను ఆదివారం రాత్రి గృహ నిర్బంధం చేశారు. ముందస్తు గృహ నిర్బంధాలకు గురైన వారిలో ఎపి నేషనల్ హెల్త్‌మిషన్ జెఎసి గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు కూడా ఉన్నారు. పోలీసుల మిగతా 2లో

మణిపూర్‌లో మళ్లీ హింస

పోలీసు మృతి, 10మందికి గాయాలు

ఇంఫాల్ : మణిపూర్‌లో తెగల మధ్య బిజెపి రగిల్చిన మత చిచ్చు రావణ కాష్టంలా రగులుతూనే ఉంది. తాజాగా వెస్ట్ కాంగ్‌పోక్పి జిల్లాలో చెలరేగిన హింసాకాండలో ఒక పోలీసు మృతి చెందగా, 10 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం ఉదయం జిల్లాలోని కంగ్‌చుప్ ప్రాంతంలోని కొన్ని గ్రామాలను, కొండలను లక్ష్యంగా చేసుకుని సాయుధ దుండగులు కాల్పులు జరిపారని అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో ఒక పోలీసు కానిస్టేబుల్ మృతి చెందగా, 10 మందికి పైగా గాయపడ్డారు. రాష్ట్రంలో వేరువేరు ప్రాంతాల్లో సోమవారం హింసాకాండ చోటుచేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఓసిలుగా ఉన్న మెయితీలను ఎస్టీ కేటగిరీలో చేర్చుతూ మణిపూర్ ప్రభుత్వం తీసుకున్న చర్యపై మైనార్టీలుగా ఉన్న కుకి తెగ ఆందోళనకు దిగింది. మెయితీలు హిందువులు కావడం, కుకీలలో క్రైస్తవులు ఎక్కువగా ఉండడంతో బిజెపి ప్రభుత్వం మైనార్టీలపైకి మెజార్టీలను ఉసిగొల్పి రాజకీయ లబ్ధి పొందేందుకు ఈ ఎత్తుగడ వేసింది. ఆ విధంగా మే 3న ప్రారంభమైన ఈ హింసాకాండ ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఈ హింసాకాండలో ఇప్పటి వరకూ 150 మంది మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వీరంతా సహాయక శిబిరాల్లోను, కొండలపైన తలదాచుకుంటున్నారు.

శాంతిభద్రతల బాధ్యత ప్రభుత్వానిదే..: సుప్రీం

మణిపూర్‌లో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత అక్కడి ప్రభుత్వానిదేనని సుప్రీంకోర్టు సోమవారం స్పష్టం చేసింది. రాష్ట్రంలో శాంతిభద్రతల బాధ్యతను తాము అమలు చేయలేమని సిజెఐ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. నిత్యావసర వస్తువుల రవాణాకు కీలకమైన మణిపూర్ జాతీయ రహదారిని స్థానికులు దిగ్బంధం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని మణిపూర్ హైకోర్టు బార్ అసోసియేషన్ దాఖలు చేసిన పిటీషన్ విచారణలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. అసోసియేషన్ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు విజ్ఞప్తి చేసింది. పోలీస్ స్టేషన్ల నుంచి ఆయుధాలు స్వాధీనం చేసుకోవడంపై స్టేటస్ రిపోర్టు దాఖలు చేయాలని మణిపూర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

ఐఎఎస్ ప్రవీణ్‌కుమార్‌కు 2 వారాల జైలు

- హైకోర్టు తీర్పు
- అప్పీలుకు అవకాశం

ప్రజాశక్తి-అమరావతి

కోర్టు ధిక్కార కేసులో విశాఖ జిల్లా పూర్వపు కలెక్టర్, ఎపిఐఐసి ప్రస్తుత వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టరు (విసిఎమ్‌డి) ప్రవీణ్‌కుమార్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారని తప్పుపట్టింది. 2 వారాల సాధారణ జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది. అప్పీల్ దాఖలు చేసుకునే నిమిత్తం తీర్పు అమలును 4 వారాలు నిలుపుదల చేస్తూ జస్టిస్ ఆర్ రఘునందన్‌రావు సోమవారం తీర్పు చెప్పారు. భీమునిపట్నం మండలం కాపులుప్పాడ గ్రామంలో తమకు చెందిన ఏడెకరాల భూమిని నిషేధిత జాబితా (22ఏ)లో చేర్చడాన్ని సవాలు చేస్తూ ఎల్ శ్రీనివాసరావు సహా ఐదుగురు 2017లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని అదే ఏడాది ఏప్రిల్ 27న తీర్పును అమలు చేయలేదని దాఖలైన కోర్టు ధిక్కార పిటిషన్‌లో తాజాగా తీర్పు వెలువరించింది. తీర్పు సందర్భంగా ప్రవీణ్‌కుమార్ సోమవారం హైకోర్టు విచారణకు హాజరయ్యారు.

వికలాంగులకు సామాజిక భద్రత

పెన్షన్ రూ.5 వేలకు పెంచాలి • ఉపాధి హామీలో 200 రోజుల పని • జంతర్ మంతర్ వద్ద ఎన్‌పిఆర్‌డి ధర్నా డిమాండ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న వికలాంగులు

వికలాంగులకు సామాజిక భద్రత కల్పించాలని దేశవ్యాప్త ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఎన్‌పిఆర్‌డి జాతీయ ప్రధాన కార్యదర్శి వి మురళీధరన్ పేర్కొన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) ఆధ్వర్యంలో సోమవారం నాడిక్కడ స్థానిక జంతర్ మంతర్‌లో ధర్నా జరిగింది. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వేలాదిమంది వికలాంగులు జోరు వర్షంలోనూ సమస్యలపై గళమెత్తారు. ఈ ధర్నాకు సిపిఎం నేత హన్నన్ మొల్లా, డిఎంకె నేత కనిమొళి, కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ సంఘీభావం తెలిపారు. 'పెన్షన్ రూ.5 వేలకు పెంచాలి. 40 శాతం వైకల్యం కలిగిన వికలాంగులందరికీ పెన్షన్ ఇవ్వాలి. పెన్షన్‌కు ఆధార్ లింక్ తీసివేయాలి. వికలాంగులందరికీ ఉపాధి హామీ జాబ్ కార్డులివ్వాలి. వేతనం రూ.600కు పెంచాలి. ఎన్ఎంఎంఎస్ యాప్‌ను రద్దు చేయాలి. కేటాయింపులు, పని చేసేవారి సంఖ్య పెంచాలి. 200 రోజులు పని కల్పించాలి. రైల్వే రాయితీ విస్తరించాలి. రైల్వే ప్రైవేటీకరణ ఆపాలి. వికలాంగులకు అంత్యోదయ అన్నయోజన కార్డులు అందించాలి. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి' అని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఎన్‌పిఆర్‌డి అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గిరీష్ కీర్తి, వి మురళీధరన్ మాట్లాడుతూ.. వికలాంగులకు సామాజిక భద్రత కల్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం గుర్తించబడిన వికలాంగుల జనాభాలో 3.8 శాతం మందికే పెన్షన్ అందుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో 2016 ఆర్‌పిడి చట్టం సెక్షన్ 24 ప్రకారం 25 శాతం అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సహాయకులకు ప్రతేక అలవెన్స్ చెల్లించాలన్నారు. వికలాంగులకు ఆహార భద్రత కల్పించాల్సిన జాతీయ ఆహార భద్రత చట్టాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 23,73,336 మంది వికలాంగులకే జాబ్ కార్డులు జారీ చేశారని, ఎన్ని రోజులు పని కల్పించారో ప్రభుత్వం వద్ద లెక్కలు లేవని అన్నారు. 21 రకాల వైకల్యాలు కలిగిన వికలాంగులకు జాబ్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యా ఉద్యోగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ధర్నాలో ఉపాధ్యక్షులు ఎం అడివయ్య, ఝాన్సీరాణి, అనిర్బన్ ముఖర్జీ, సహాయ కార్యదర్శి కైరెల్లి తదితరులు మాట్లాడారు.

చర్చలకు ఆహ్వానించిన కేంద్ర ప్రభుత్వం

మహాధర్నా ప్రతినిధి బృందాన్ని కేంద్ర వికలాంగుల సాధికారత సంక్షేమశాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ చర్చలకు ఆహ్వానించారు. ప్రతినిధి బృందం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసింది.

పాలకమండలి నియామకం రిట్‌పై తీర్పు రిజర్వు

ప్రజాశక్తి-అమరావతి

గుంటూరు జిల్లా, పెదకాకానిలోని గంగా భ్రమరాంభసమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి నియామకాన్ని సవాల్ చేసే రిట్‌ను హైకోర్టు విచారణ జరిపింది. మధ్యంతర ఉత్తర్వుల అంశంపై తీర్పును రిజర్వు చేసింది. ఈ మేరకు జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి సోమవారం ఆదేశాలిచ్చారు. ఆ దేవస్థానానికి పాలకమండలి ఏర్పాటు చేస్తూ ఈ ఏడాది జూన్ 27న ప్రభుత్వం ఇచ్చిన జిఓ 600ను రద్దు చేయాలని కోరుతూ తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఛైర్మన్‌గా నియమితులైన అమ్మిశెట్టి శివశంకరావుపై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఛైర్మన్ కుమారుడు దేవస్థానం భూములను లీజుకు తీసుకొని సాగు చేస్తున్నారని పిటిషనరు వాదించారు. నోటిఫికేషన్ ఇచ్చాకే పాలకమండలి ఏర్పాటు చట్టబద్ధంగా జరిగిందని ప్రభుత్వ వాదన. అనంతరం హైకోర్టు తీర్పు రిజర్వు చేసింది.

శారీరక దారుఢ్య పరీక్షకు అనుమతించాలన్న పిటిషన్లు కొట్టివేత

ఎస్ఐ నియామక ప్రాథమిక పరీక్ష కీలో జవాబులు తప్పుగా ఇచ్చిన కారణంగా తమను శారీరక దారుఢ్య పరీక్షకు అనుమతించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. జస్టిస్ డి రమేష్ తీర్పు వెలువరించారు. కీలో జవాబులు తప్పుగా ఇచ్చిన వాటిని తొలగించి శారీరక దారుఢ్య పరీక్ష హాజరుకు మెరిట్ లిస్టు తయారు చేసేలా ఆదేశాలివ్వాలని కోరుతూ ఎస్ నిత్యానందం ఇతరులు దాఖలు చేసిన పిటిషన్లు హైకోర్టు కొట్టేసింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

అంగన్‌వాడీలపై జగన్ సర్కారు కక్ష

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్‌వాడీలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు.

తెలంగాణ కంటే ఎక్కువ జీతాలిస్తానంటూ ఎన్నికల ప్రచారంలో అబద్ధాలు ఊదరగొట్టి కక్షపూరితంగా వ్యవహరించడం దుర్మార్గమని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కనీసం వేతనం రూ.26 వేలు చేసి న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేర్చాలని నాలుగేళ్లుగా అంగన్‌వాడీలు శాంతియుత ఆందోళన చేస్తున్నా జగన్ పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఆదాయ నిబంధన తెచ్చి సంక్షేమ పథకాల్లో కోత పెట్టారని పేర్కొన్నారు. కేంద్రాల పర్యవేక్షణ పేరుతో వివిధ కమిటీలు, రాజకీయ నాయకులు అంగన్‌వాడీ సిబ్బందిని వేధిస్తూ అవమానాలకు గురిచేస్తున్నా జగన్‌లో చలనం లేదని విమర్శించారు.

5 విభాగాల్లో 73 నంది అవార్డులు

- అక్టోబరులో ఏడు రోజులు నాటకోత్సవాలు
- ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎమ్‌డి విజయ్‌కుమార్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నంది నాటకోత్సవాల్లో భాగంగా ఈ ఏడాది 5 విభాగాల్లో 73 అవార్డులను ప్రదానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనరు, ఎక్స్ అఫీషియో సెక్రటరీ, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎమ్‌డి టి విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. నంది నాటకోత్సవాలు, నిర్వహణ అంశంపై పండిట్ నెహ్రూ బస్టాండ్‌లోని ఆర్‌టిసి కాన్ఫరెన్స్ హాల్‌లో పలువురు నాటక రంగం ప్రముఖులతో సోమవారం సలహాలు, సూచనలు స్వీకరించారు. అక్టోబరులో ఏడు రోజులపాటు వేడుకలను అట్టహాసంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. పద్య, సాంఘిక నాటకాలు, సాంఘిక నాటికలు, పిల్లల ప్లేలెట్‌లు, కళాశాల, యూనివర్సిటీ ప్లేలెట్‌లు ఐదు విభాగాల్లో అవార్డులు అందజేయాలని పేర్కొంటూ ఈ నెల 5న రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా 2018 నుంచి 2022 వరకు వివిధ నాటక సమాజాల నుండి ప్రదర్శించిన నాటకాలను ఈ ఏడాది నిర్వహించే నంది నాటకోత్సవాల్లో ఎంట్రీలకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. బాలలు, యువత నాటకాలకు సంబంధించి ఈ ఏడాది కొత్తగా ప్రదర్శించిన వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. కళాకారులకు ఆర్‌టిసి ఛార్జీల రాయితీ విషయాన్ని సంబంధిత విభాగంతో చర్చిస్తామన్నారు. రాష్ట్ర చలనచిత్ర, టివి, థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఎంవిఎల్ఎన్ శేషసాయి మాట్లాడుతూ.. నంది నాటకోత్సవాల్లో భాగంగా ఆరు రోజులు పోటీలు నిర్వహించి ఏడో రోజు అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుందని అన్నారు. కళారాధన సమితి కార్యదర్శి రవికృష్ణ నంద్యాల మాట్లాడుతూ.. నంది నాటకోత్సవ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ప్రముఖ సినీ రచయిత సాయి మాధవ్ బుర్రా మాట్లాడుతూ.. అనేక కారణాలతో వాయిదా పడిన నంది నాటకోత్సవాలను ఐదేళ్ల తర్వాత నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం సంతోషకరమన్నారు. నంది నాటకోత్సవాలను తెనాలిలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయిస్తే అందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఎన్‌టిఆర్ సాఫల్య పురస్కారంతో సమానంగా బళ్లారి రాఘవ అవార్డుకు కూడా గౌరవం ఇస్తే బాగుంటుందని సూచించారు. 'తెలుగు పద్యనాటక రంగం- సాంకేతికత- సమకాలీన అధ్యయనం' అంశంపై ఆర్ నిరుపమ సునేత్రి రచించిన పుస్తకాన్ని విజయ్‌కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన నాటక రంగ ప్రముఖులు, ఎఫ్‌డిసి, కల్చరల్ విభాగం, సమాచార, పౌర సంబంధాలశాఖ అధికారులు పాల్గొన్నారు.

రెండేళ్లలో పంచాయతీలకు ఇచ్చింది రూ.379 కోట్లు

- ప్రొసీడింగ్స్ ఇచ్చినా జమకాని రూ.689 కోట్లు
- కరెంటు బిల్లులు జమ చేసుకున్నా రసీదులు లేవు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్థానిక స్వపరిపాలనకు పట్టుకొమ్మలైన గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం పంగనామం పెట్టింది. చట్ట ప్రకారం వాటి ఖాతాల్లో వేయాల్సిన నిధులను పిడి ఖాతాల్లో జమచేసి వాటిని ప్రభుత్వ అవసరాలకు వాడుకుంటోంది. దీనిపై సర్పంచులు కొద్దికాలంగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వంలో స్పందన లేదు. నిధులు కరెంటు బిల్లులకు జమచేసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వం సమాచారం ఇచ్చినా జమలకు సంబంధించిన బిల్లులు ఇప్పటి వరకూ పంచాయతీలకు అందలేదు. పైగా యూనిట్‌కు రూ.8 చొప్పున వాణిజ్య వినియోగం రూపంలో పంచాయతీల నుండి బిల్లులు వసూలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆందోళనను తీవ్రం చేస్తామని సర్పంచులు హెచ్చరిస్తున్నారు. వాస్తవంగా ఈ రెండేళ్ల కాలంలో ప్రభుత్వం నుండి పంచాయతీలకు జమైంది కేవలం రూ.379 కోట్లు మాత్రమే!

రాష్ట్రంలో 13,344 పంచాయతీల్లో సర్పంచులు బాధ్యతల్లోకి వచ్చి రెండు సంవత్సరాల రెండు నెలలు పూర్తి కావొస్తోంది. అయితే పంచాయతీలు ఏర్పడితే ఆర్థిక సంఘం నిధులు వస్తాయి. వాటిద్వారా పనులు చేపడతారు. గతేడాది సుమారు రూ.1000 కోట్ల వరకూ వచ్చాయి. వాటిల్లో ఒక్క రూపాయి కూడా పంచాయతీ ఖాతాలకు జమకాలేదు. కరెంటు బిల్లుల రూపంలో జమ చేసుకున్నారు. ఈ ఏడాది మే 15, 22 తేదీల్లో మొత్తం రూ.988 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి జమయ్యాయి. దీన్ని ప్రభుత్వం వివిధ అవసరాల కోసం వాడేసుకుంది. 40 రోజుల వరకూ వాటిపై ఎవరికీ సమాచారం ఇవ్వలేదు. సర్పంచులు ఆందోళనకు దిగడంతో ఆర్థికశాఖ నిధులు బదిలీ చేస్తామని చెప్పింది. ఈ మేరకు రూ.689 కోట్లను పంచాయతీలకు, మిగిలిన నిధులు మండల, జిల్లా పరిషత్‌లకు జమచేస్తామని ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చింది. ఇచ్చినట్లే చెప్పి మరలా విద్యుత్ బిల్లుల పేరుతో కొర్రీ కొట్టింది. రూ.336 కోట్లు విద్యుత్ ఖర్చులకు మినహాయించుకుంటున్నట్లు ప్రకటించింది. అలాగే మరో రూ.100 కోట్లు ఎల్ఇడి బల్బులకు చెల్లించామని పేర్కొంది. అయితే పంచాయతీ లెక్కల ప్రకారం విద్యుత్ బిల్లులు జమచేస్తే వాటికి ఆశాఖ నుండి రసీదు ఇవ్వాల్సి ఉంటుంది. చాలా పంచాయతీలకు రసీదులు ఇంతవరకు ఇవ్వలేదు. అంటే అసలు బిల్లులు డిస్కాములకు చెల్లించారా లేదా అనేది పంచాయతీ సర్పంచులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వచ్చిన డబ్బుల్లోనూ ఊహించని కోతలు విధించారు. సగం కాలం తీరిపోయిన తరువాత కూడా నిధులు లేకపోవడంతో ఏమి చేయాలో తెలియక సర్పంచులు తీవ్ర ఆగ్రహంతో వున్నారు.

'యువ నాటక తరంగ్' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

సెప్టెంబరులో 'యువనాటక తరంగ్'

- తెలుగు రాష్ట్రాల్లోని కళాశాల, వర్సిటీల స్థాయిలో నిర్వహణ
- విజయవాడలో పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ

జాషువా సాంస్కృతిక వేదిక, ఆంధ్రనాటక కళాసమితి, సుమధుర కళానికేతన్ ఆధ్వర్యాన సెప్టెంబరు 26, 27, 28 తేదీల్లో విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రం చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలో "యువనాటక తరంగ్' నిర్వహించనున్నట్లు వేదిక బాధ్యులు గుండు నారాయణ రావు తెలిపారు. ఈ నాటిక పోటీలు తెలుగు రాష్ట్రాల్లోని కళాశాల, యూనివర్సిటీల స్థాయిలో జరుగుతాయన్నారు. ఇందుకు సంబంధించి సోమవారం విజయవాడ బాలోత్సవభవన్లో 'యువనాటక తరంగ్' పోస్టర్ ఆవిష్కరించారు. విలేకరుల సమావేశంలో గుండు నారాయణ రావు మాట్లాడుతూ..గురజాడ, కందుకూరి, జాషువా, శ్రీశ్రీ, బళ్లారి రాఘవ, గరికపాటి, కొడవగంటి, జంధ్యాల, ఆత్రేయ, ఎ.శివరామిరెడ్డి, టి.జె.రామనాథం, కర్ణాటి లక్ష్మీనరసయ్య తదితరులు నిర్మించిన కళాసాంస్కృతిక ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యతను యువత తీసుకుంటుందని భావిస్తున్నామని అన్నారు. నాటక రంగంపై మక్కువ కలిగిన తెలుగు రాష్ట్రాల్లోని కళాశాల, యూనివర్సిటీల స్థాయి విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువనాటక తరంగ్ బాధ్యులు ఎ.సునీల్ కుమార్, నన్నపనేని నాగేశ్వరరావు, పి.అజయ్, పి.నర్సయ్య, రంగారెడ్డి, బి.నరేన్, ఐజాక్ న్యూటన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్లలో రిజర్వేషన్లు అడ్డుకుంటున్న ప్రభుత్వం

- దళిత, గిరిజన జెఎసి ధర్నాలో వక్తలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో దళిత, గిరిజన ఉద్యోగుల ప్రమోషన్లను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని, దీనికి వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ ఉద్యమించాలని దళిత, గిరిజన జెఎసి ధర్నాలో వక్తలు పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రమోషన్లు రద్దు చేయాలనే ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తూ విజయవాడ ధర్నాచౌక్‌లో దళిత గిరిజన జెఎసి ఆధ్వర్యాన ధర్నా సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ధర్నాకు మద్దతు తెలిపిన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ.. ఎపిలో సుమారు 33కు పైగా ప్రభుత్వ శాఖలు ఉన్నాయని, అందులో ఏ ఒక్క డిపార్టుమెంటులోనూ ఎస్‌సి, ఎస్‌టిలకు రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు కల్పించడం లేదని తెలిపారు. సుప్రీం, హైకోర్టు తీర్పులను కూడా ప్రభుత్వం గౌరవించడం లేదని అన్నారు. గతంలో ఎవరూ చేయని విధంగా 30 సంక్షేమ పథకాలను ప్రమోషన్లలో రిజర్వేషన్లను ఎపి ప్రభుత్వం సమాధి చేస్తోందన్నారు. జులై 4న కాన్వకేన్షియల్ సీనియారిటీతో ఎస్‌సి, ఎస్‌టిలకు ఇచ్చిన ప్రమోషన్లను క్యాచప్ రూల్‌తో రివైజ్ చేయాలని సిఎస్ జవహర్‌రెడ్డి ఫైల్ నెంబరు 2093417పై సంతకం చేశారని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టిలకు అన్యాయం చేసే రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. జెఎసి నాయకులు శ్రీనుబాబు మాట్లాడుతూ.. దళిత, గిరిజనులకు ప్రమోషన్లు రాకుండా కొందరు కోర్టుల్లో కేసులు వేసి వేధిస్తున్నారని తెలిపారు.

ఎపిలో కాన్వకేషనల్ సీనియార్టిలో జిఓ 26 ఇచ్చారని పేర్కొన్నారు. జెఎసి నాయకులు మేడికొండ ప్రసాద్ మట్లాడుతూ.. మనువాద మతోన్మాద ప్రభుత్వాలతో అణచివేయబడుతున్న దళిత, గిరిజనులకు ఇప్పటికీ అన్యాయం జరుగుతోందని తెలిపారు. ఇటీవల జరిగిన ఎంఇఒ-2, గ్రేడ్-1, 2 స్కూల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీలో రిజర్వేషన్ పాటించలేదన్నారు. శీనయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వశాఖలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని కోరితే అమలు చేయడం లేదని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదీష్, శివరామకృష్ణ, వినయ్‌కుమార్, పంతగాని రమేష్, టి అశోక్, ప్రదీప్, చెన్నకేశవరావు, కరవది సుబ్బారావు, మేళం భాగ్యారావు, గోపి, అంకయ్య తదితరులు మాట్లాడారు.

కంపెనీల ఏర్పాటు ప్రతిపాదనలపై సిఎస్ సమీక్ష

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ సమావేశం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో సోమవారం సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వివిధ పరిశ్రమలు, కంపెనీల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన వివిధ ప్రతిపాదనలు, వాటి ఏర్పాటుకు ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన అనుమతులు, భూమి, నీరు, విద్యుత్తు వంటి రాయితీలు, ఇతర మౌలిక సౌకర్యాల కల్పనకు తీసుకోవాల్సిన అంశాలపై అధికారులతో సిఎస్ సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలశాఖ ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్‌తోపాటు పలువురు ఐఎఎస్ అధికారులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ

విశాఖలో బాలికపై అత్యాచానికి పాల్పడిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా ఆధ్వర్యాన విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ మాట్లాడుతూ.. విశాఖ ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ పరిధిలోని 104 ఏరియా బాపూజీ నగర్‌లో బాలికపై స్కూల్ అటెండర్ మరో నలుగురు కలిసి అత్యాచారానికి పాల్పడటాన్ని ఖండించారు. అందరూ కలిసి బాలిక భవిష్యత్తును నాశనం చేశారన్నారు. విశాఖపట్నంలో ఇటువంటి దారుణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బేటి బచావో - బేటి పడావో అని నినదించినా, రాష్ట్ర ప్రభుత్వం దిశా చట్టం తెచ్చినా బాలికలకు, మహిళలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన విచారణ జరిపి అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, మహిళలపై జరుగుతున్న హింసను కట్టడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహిళా కమిషన్ వెంటనే జోక్యం చేసుకొని ఆ బాలికకు న్యాయం చేయాలని కోరారు.

సిపిఎం ఖండన

విశాఖలో బాలికపై అత్యాచార ఘటనను సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం. జగ్గునాయుడు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని, బాలికలకు, మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-గుత్తి (అనంతపురం)

నాగిరెడ్డి

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన అనంతపురం జిల్లా గుత్తి మండలంలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... గాజులపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి(62)కి తొమ్మిది ఎకరాల సొంత పొలం ఉంది. ఇందులో పత్తి పంటను సాగు చేశారు. సాగు కోసం దాదాపు రూ.పది లక్షలు అప్పు చేశారు. గత మూడేళ్లగా పంటలు దక్కకపోవడంతో అప్పుల భారం అధికమైంది. రుణదాతల ఒత్తిడి పెరగడం, అప్పులు తీరే దారిలేకపోవడంతో ఇంట్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గుత్తి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సిఎం హామీని అమలు చేయమంటే అరెస్టులు

మొదటి పేజీ తరువాయి

నిర్బంధాలను దాటుకుని తాడేపల్లికి వచ్చిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను సిఎం ఇంటికి వెళ్లే దారిలోని పెట్రోల్ బంకు వద్దకు వచ్చిన వారిని వచ్చినట్లే పోలీసులు వాహనాల్లో తరలించారు. తమ న్యాయమైన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు సుదూర ప్రాంతాల నుంచి వస్తే కనీసం వినతిపత్రం ఇచ్చే స్వేచ్ఛ కూడా లేదా? అంటూ మహిళా ఉద్యోగులు పోలీసులను ప్రశ్నించారు. అరెస్టు చేసిన ఉద్యోగులను తాడేపల్లిలోని శుభమస్తు కళ్యాణ మండపంలో నిర్బంధించడంతో మహిళా ఉద్యోగులు తమను మండపంలో ఉంచాల్సిన అవసరమేంటి? ఏమి తప్పు చేశాం? తాము ఉద్యోగులమేనని, హక్కుల సాధనకు వస్తే ఇలా వ్యవహరించడమేంటని పోలీసులను ప్రశ్నించారు. సుమారు 200కు పైగా ఉద్యోగులను తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఉద్యోగుల ఆందోళనతో పోలీసులు ఐదుగురు ప్రతినిధుల బృందాన్ని వినతిపత్రం ఇచ్చేందుకు తమ వాహనంలో తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎపి నేషనల్ హెల్త్ మిషన్ జెఎసి కోశాధికారి జె సింహాచలం, శ్రీకాకుళం జిల్లా ఛైర్మన్ ఎం మహేశ్వరరావు, కోశాధికారి గణేష్, స్టాఫ్‌నర్స్ శిరీష, సెక్రటరీ ఆదిలక్ష్మిని సిఎంకు తీసుకెళ్లారు. వినతిపత్రం ఇచ్చిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వద్దకు పోలీసులు తీసుకెళ్లారు. ఎన్ఎహెచ్ఎం ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. వారి సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎన్‌హెచ్ఎం జెఎసి నేతలు తెలిపారు.

అనంతరం ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎన్నికల హామీ ప్రకారం తమను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం, అధికారులు హామీ ప్రకారం జిఓ నెంబరు 60ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగుల అక్రమ అరెస్టులపై సిఐటియు ఖండన

ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని, జిఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, జగనన్నకు చెబుదాంలో వినతిపత్రాలు ఇచ్చేందుకు వచ్చిన ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను అరెస్టు చేయడాన్ని సిఐటియు ఖండించింది. 24 గంటల ముందు నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులను నిర్బంధించడం, నాయకులను గృహ నిర్బాంధానికి గురి చేయడం వంటి అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడటం సరికాదని, ఎన్‌హెచ్ఎం కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.

కనీస వేతనాలకు చెల్లుచీటి

గంగవరంలో అదానీ పోర్టు బరితెగింపు!

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ సముద్ర తీరంలో గంగవరం పోర్టు పేర రూ.వేల కోట్ల విలువైన సంపదను కొల్లగొట్టిన ప్రయివేటు వ్యక్తులు నేడు కార్మికుల శ్రమదోపిడీకి పాల్పడుతున్నారు. పెట్టుబడిదారుల కోసం కార్మిక చట్టాలు, హక్కులను సైతం ప్రభుత్వాలు ఎలా కాలరాస్తున్నాయో చెప్పేందుకు ఒక ఉదాహరణే ప్రస్తుతం విశాఖపట్నం జిల్లా గంగవరం పోర్టులో అదానీ బరితెగింపు వ్యవహారం. దేశంలోనే అత్యంత లోతైన, అత్యాధునిక నౌకాశ్రయం అదానీ గంగవరం ఓడరేవు. వైజాగ్ ఇండస్ట్రియల్ - గాజువాక ఏరియా వెనుక గల సముద్రతీర ప్రాంతంలో సగభాగం ఈ పోర్టు ఆక్రమించింది. ఈ పోర్టు కోసం వందల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు, కార్మికుల శ్రమను నిరంతర దోపిడీ చేస్తోంది. ఏపి ప్రభుత్వం 2021లో గంగవరంలో తన వాటా 10.04శాతాన్ని వదులుకుని అదానీకి కట్టబెట్టేసింది. 15 ఏళ్ల క్రితం కార్మికులు ఉద్యోగంలో చేరినప్పుడు ఇచ్చిన వేతనం రూ.3500 నేటికీ యాజమాన్యం కొనసాగిస్తోంది.

గంగవరం పోర్టుకు భూ కేటాయింపులు

గంగవరం ప్రయివేట్ పోర్టుకు సంబంధించి 2000 దశకంలో డివిఎస్ఎన్ రాజుకు అప్పట్లో ప్రభుత్వాలు కారుచౌకగా భూములు కేటాయించాయి. పోర్టు కోసం ప్రభుత్వం 2500 ఎకరాల భూమిని కేటాయించింది. మత్స్యకారుల జెట్టీని అర్ధాంతరంగా తొలగించి మరీ సముద్ర తీరాన్ని ప్రయివేట్ వ్యక్తికి కట్టబెట్టింది. 20 వేల మంది మత్స్యకారుల కుటుంబాల జీవనంపై ఈ ప్రభావం నాటినుంచీ ఉంది. ఇక్కడ తొమ్మిది బెర్తులున్నాయి. బొగ్గు, ఇనుప ఖనిజం, ఎరువులు, సున్నపురాయి, బాక్సైట్, పంచదార, అల్యూమినియం, ఉక్కు, ఎగుమతి, దిగుమతులు ఇక్కడ నుంచి పెద్ద ఎత్తున సాగుతూ దేశంలోనే ప్రభుత్వ పోర్టులను దాటేలాగ గంగవరం పోర్టు కార్గో చేపడుతోంది.

ఈ నెల 4న ప్రారంభమైన నిరవధిక దీక్షలో కూర్చున్న గంగవరం పోర్టు కార్మికులు, మాట్లాడుతున్న సిపిఎం కార్పొరేటర్ గంగారావు (ఫైల్)

పేరుకే పర్మినెంట్ కార్మికులు

గంగవరం పోర్టులో వేల సంఖ్యలో పర్మినెంట్ కార్మికులున్నారు. వీరు పేరుకు మాత్రమే పర్మినెంట్ కార్మికులు, ఉద్యోగులు. కనీసం స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చే జీతాలు కూడా వీరికి యాజమాన్యం చెల్లించడం లేదు. దీంతో గంగవరం పోర్టు కార్మికులు గడచిన కొద్దిరోజుల నుంచీ ఆందోళన బాటపట్టారు. సిఐటియు వీరికి బాసటగా నిలిచింది. రెండు దఫాలుగా జిల్లా కలెక్టర్ వద్ద యాజమాన్య ప్రతినిధులు, కార్మిక ప్రతినిధులతో జరిగిన చర్చల్లోని సూచనలను సైతం యాజమాన్యం అమలు చేయకుండా తాత్సారం చేస్తోంది. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తూ కార్మికులను నిలువు దోపిడీ చేస్తోంది. ప్రభుత్వ రంగంలోని వైజాగ్ పోర్టు 7.5 మిలియన్ టన్నులే కార్గో చేస్తుండగా గంగవరం పోర్టు ప్రతి ఏడాది 10 మిలియన్ టన్నుల కార్గోయింగ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో కొన్ని నెలలుగా పోర్టు కార్మికులు వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నారు. ఈనెల10 నుంచి 13 వరకూ పెద్ద ఎత్తున నిరసన తెలిపేందుకు కార్మిక వర్గం సిద్ధమైంది.

కర్నులు కలెక్టరేట్ వద్ద ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గఫూర్

నెల్లూరులో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న సిహెచ్ నర్సింగరావు తదితరులు

వేతన పెంపు, రిటైర్‌మెంట్ బెనిఫిట్లు

మొదటి పేజీ తరువాయి

కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు దాటినా కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా అంగన్‌వాడీలకు వేతనం పెంచలేదన్నారు. మరోపక్క నిత్యావసర వస్తువులు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని తెలిపారు. మోడీ తెచ్చిన నూతన విద్యావిధానాన్ని అమలు చేసి అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ అంగన్‌వాడీలను దొంగలుగా చిత్రీకరిస్తున్న ఫుడ్ కమిషన్ చైర్మన్‌ను ఆ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రామిక మహిళా కన్వీనర్ కె.ధనలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా, శిశుసంక్షేమానికి నిధులలో కోత విధిస్తుండడం సరికాదన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, సిఐటియు జిల్లా నాయకులు డివి.కృష్ణ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నాలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబిరాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్‌కు రూ.1,500, ఆయాకు రూ.750, మినీ వర్కర్‌కు రూ.1,250 పెంచుతామని 2018 ఎన్నికల ముందు మోడీ ఇచ్చిన హామీ నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. వేతనాలు పెంచని పక్షంలో ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి అంగన్‌వాడీలు, ఆయాలు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.

నెల్లూరులో ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద ధర్నాలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకుంటే నిరవధిక పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఐసిడిఎస్ పరిధిలో 14 లక్షల అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయన్నారు. ఈ సెంటర్లలో 25 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. వీరందరూ 10 కోట్ల మందికి పోషకాహారం నిరంతరం అందజేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ఈ వ్యవస్థ నిర్వీర్యం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కర్నూలు కలెక్టరేట్ వద్ద ధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రభుత్వం కంటే ఎక్కువ వేతనం ఇస్తానని జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అంగన్‌వాడీలకు రూ.13,500 వేతనం ఇస్తున్నారని, మన రాష్ట్రంలో కనీసం రూ.15,000 ఇవ్వాలని కోరారు. విశాఖలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద, అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు, చింతూరు, రంపచోడవరం ఐటిడిఎల వద్ద అంగన్‌వాడీలు ధర్నా చేపట్టారు. అనంతపురం, పట్టపర్తి, నంద్యాల, చిత్తూరు, తిరుపతి, కడప, రాయచోటి, బాపట్ల, ఒంగోలు, గుంటూరు, ఏలూరు, భీమవరం, రాజమహేంద్రవరం, అమలాపురం, అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం కలెక్టరేట్ల వద్ద, నర్సరావుపేటలో ధర్నా చౌక్ వద్ద 36 గంటల దీక్ష చేపట్టారు.

సమస్యలు పరిష్కరించాల్సిందే

- గంగవరం పోర్టు కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ

అదానీ గంగవరం పోర్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యాన విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి బి.జగన్ మాట్లాడుతూ.. గంగవరం పోర్టు నిర్మాణంలో నిర్వాసితులు ఇళ్లు, భూములు, ఉపాధి సమస్తం త్యాగం చేశారన్నారు. వారికి పర్మినెంట్ ఉద్యోగుల మాదిరిగా వేతనాలు చెల్లిస్తామని చెప్పి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కలెక్టర్ వద్ద రెండు పర్యాయాలు చర్చలు జరిపారని, ఆయన చేసిన సూచనలను అమలు చేయకుండా యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తోందని తెలిపారు. అధికారులందరినీ మాజీ పోలీసులతో నింపడంతో పోలీసు పెత్తనం ఎక్కువైందని పేర్కొన్నారు. పోలీస్ రాజ్యంలాగా వ్యవహరిస్తే కార్మిక వర్గం అంతా గంగవరం పోర్టు కార్మికులకు మద్దతుగా పోరాడుతుందని హెచ్చరించారు. ఇందులో భాగంగా ఈ నెల 13వ తేదీ వరకు నిరసనలు తెలుపుతామన్నారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి జగన్

యూనియన్ ఏర్పాటు చేసుకున్నందుకు, హక్కులు అడిగినందుకు ఐదుగురిని తొలగించారని తెలిపారు. గంగవరం పోర్టులో 14 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న కార్మికులకు రూ.13 వేల నుంచి రూ.16,600, ఐదేళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులకు రూ.9 వేల నుంచి రూ.9,700 మాత్రమే యాజమాన్యం చెల్లిస్తోదన్నారు. ఉద్యోగంలో చేరినప్పుడే ఇచ్చిన రూ.3,700 బేసిక్ ఇప్పటికీ కొనసాగుతోందని తెలిపారు. విశాఖ పోర్టు, స్టీల్‌ప్లాంట్‌లో పర్మినెంటు కార్మికులకు ఇస్తున్న వేతనాల్లో సగం కూడా గంగవరం పోర్టు జిపిఎల్, జిపిఎస్ కార్మికులకు ఇవ్వడం లేదన్నారు. దీనిపై ప్రశ్నిస్తే కక్ష సాధింపు చర్యలు, మెమోలు, చార్జిషీట్లు ఇస్తూ ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కెఎం.శ్రీనివాసరావు, ఆర్‌కెఎస్‌వి. కుమార్, వి.కృష్ణారావు, బి.వెంకటరావు, వి.తులసీ రావు, సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అదాని గ్రూపుపై సుప్రీంకు నివేదిక

- 41 పేజీలతో అందించిన సెబీ
- నేడు విచారణ..!

న్యూఢిల్లీ : అదాని గ్రూపు కంపెనీలు తీవ్ర ఆర్థిక అవకతవకలకు పాల్పడుతున్నాయనే హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌తో ఇన్వెస్టర్లు లక్షలాది కోట్లు సొమ్ము నష్టపోయారు. దీనిపై విచారణ జరపాలని.. మదుపర్ల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో స్పష్టం చేయాలని సెబీని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. దీనిపై సెబీ తాజాగా 41 పేజీలతో కూడిన నివేదికను సోమవారం సుప్రీంకోర్టుకు అందజేసింది.

2019లో పారదర్శకత నిర్మాణ నిబంధనలను రద్దు చేయడం వల్ల అదాని గ్రూపు కంపెనీల్లో ఆర్థిక ఆసక్తులు కలిగిన వారిని గుర్తించడంలో సవాళ్లు నెలకొన్నాయని సెబీ తన రిపోర్ట్‌లో పేర్కొంది. అదే విధంగా 2019 నిబంధనల మార్పును సమర్థించింది. "2014-2019 మధ్య కాలంలో విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్‌పిఐ)లపై పరిమితులు తగ్గించబడ్డాయి. ప్రయోజనకరమైన యజమానులను నిర్ణయించడానికి ప్రాథమికంగా సమస్య తలెత్తింది. ఏదైనా ఆర్థిక ఆసక్తిని కలిగి ఉన్న ప్రతీ చివరి వ్యక్తి వివరాలను బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు." అని సెబీ అఫిడవిట్‌లో తెలిపింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) నిబంధనలకు సంబంధించి ఎఫ్‌పిఐ సంస్థలు ఆర్థిక ఆసక్తి ఉన్న సంస్థలు అధికార ఏజెన్సీల పరిధిలో ఉన్నాయని గమనించినట్లు రెగ్యులేటర్ తెలిపింది. కానీ స్పష్టమైన నియంత్రణ లేదని సెబీ పేర్కొంది. దీనిపై జులై 11న (నేడు) సుప్రీంకోర్టు విచారించే అవకాశం ఉంది.

THE ANDHRA PRADESH STATE SEEDS DEVELOPMENT CORPORATION LIMITED
D.No. 4-150, Prasadampadu, Ramavarappadu Post, Vijayawada - 521108
No.:SSDC/Mrktg/G.P./Rajma/12/07/e-Tender/2023-24 Dt: 10.07.2023
TENDER NOTICE
The Andhra Pradesh State Seeds Development Corporation Ltd., invites e-Tenders for supply of freshly harvested Rajma T/L seeds on consignment basis during the year 2023-24. Last date for submission of bid: upto **02:00 PM** on **17.07.2023**. For further details please visit: **https://tender.apeprocurement.gov.in.** and **www.apseeds.ap.gov.in**
Sd/- V.C. & MANAGING DIRECTOR

పింఛను విడుదల జేయండి

గ్రంథాలయ పెన్షనర్ల గోడు

ప్రజాశక్తి - విజయవాడ

ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయాల పెన్షన్‌దారులకు వెంటనే పెన్షన్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎపి స్టేట్ జిల్లా గ్రంథాలయాల సంస్థల పెన్షనర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. మల్లేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు పెన్షన్‌దారులందరూ ఆర్థికశాఖ, విద్యాశాఖ, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీ, ట్రెజరీ, అకౌంట్, సిఎఫ్ఎంఎస్ శాఖ ముఖ్య కార్యదర్శులకు ఈ-మెయిల్ ద్వారా తమ సమస్యను వివరించారు. '13 జిల్లాల గ్రంథాలయాల సంస్థలకు స్వంత నిధులున్నాయి. ఈ నిధుల నుంచి ఉద్యోగులకు, పెన్షన్‌దారులకు జీతాలు, పెన్షన్ చెల్లిస్తారు. అయితే, జూన్-2003కు సంబంధించిన జీతాలు, పెన్షన్ బిల్లులను సిఎఫ్ఎంఎస్‌కు పంపగా కేవలం రెగ్యులర్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రమే జీతాలు చెల్లించారు. నిధుల లభ్యత ఉన్నప్పటికీ పెన్షన్‌దారులకు నేటికీ పెన్షన్ చెల్లించలేదు. సత్వరమే పెన్షన్ విడుదల చేయాలి' అని కోరారు.

ప్రభుత్వ బడికి 8 లక్షల మంది దూరం : టిడిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయాలు విద్యార్థుల్ని విద్యకు దూరం చేస్తున్నాయని టిడిపి ఎమ్మెల్సీ పి అశోక్‌బాబు విమర్శించారు. 8 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, ఏడాదిలోనే ఇంతమంది ఎందుకు తగ్గారో సిఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్ఇపి పేరుతో స్కూళ్ల విలీనం చేయడం వల్ల దూరంగా ఉండే ఉన్నత పాఠశాలలకు పిల్లల్ని పంపించలేక ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారని పేర్కొన్నారు. ఇంగ్లీష్ మీడియాన్ని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేశారని అన్నారు.

ప్రభాకర్‌రెడ్డిపై చర్యలేవి? : రామాంజనేయులు

దళిత జాతిని అవమానించిన ప్రభాకర్‌రెడ్డిపై సిఎం జగన్ చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతమని టిడిపి హెచ్ఆర్‌డి విభాగం ఛైర్మన్ బి రామాంజనేయులు ప్రశ్నించారు. రాష్ట్రంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

- 'విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర' ప్రారంభ సభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ డిమాండ్ చేశారు. విద్యారంగ అభివృద్ధి కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ వరకూ నిర్వహిస్తున్న 'విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర' పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం పట్టణంలో సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వైఎన్ కళాశాల రోడ్డులో భారీ బహిరంగ సభ ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఎండి.జాన్ అధ్యక్షతన జరిగింది. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీని అన్ని కోర్సులతో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మండలానికి జూనియర్ కళాశాల ఏర్పాటు చేసినా అధ్యాపకులను నియమించకపోవడం బాధాకరమన్నారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జెండా ఊపి సైకిల్ యాత్రను ప్రారంభించారు. సైకిల్ యాత్ర పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లను సందర్శించింది.

రూ.2వేల నోట్ల మార్పిడిలో కల్పించుకోలేం : సుప్రీం

న్యూఢిల్లీ : ఎలాంటి గుర్తింపు పత్రం (ఐడి ప్రూఫ్) లేకుండా రూ.2,000 నోట్ల మార్పిడి అంశంలో కల్పించుకోలేమని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. రిక్విజిషన్ స్లిప్, ఐడి ప్రూఫ్ లేకుండా రూ.2వేల నోట్ల మార్పిడిని అనుమతించాలన్న ఆర్‌బిఐ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఉపద్యాయ్ అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేయగా సుప్రీంకోర్టు తిరస్కరించింది.

MUNICIPAL CORPORATION :: TIRUPATI

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e-Procurement platform from the "eligible contractors" for the following Works.

IFB Nos	Name of the Work	No of Works	ECV amount in Rupees in Lakhs
IFB No: Recall and 145 to 184/ GEN, MP lads, CMO, GGMP/23-24/To, Date:- -07-2023	Raising of existing UGD, manholes, Demolition of Buildings, Removal of Wet silt, Laying of 110mm dia HDPE water pipeline, Providing of CC Drain, CC Roads and BT Raod, S/D of tyres and tubes	50 Works	1461.07
Total		50 Works	1461.07

"For particulars please contact Municipal Engineer during office working hours (or) see e-Procurement market place : https://tender.apeprocurement.gov.in

COMMISSIONER,
MUNICIPAL CORPORATION, TIRUPATI.

HDFC BANK
We understand your world

రిజిస్టర్డ్ ఆఫీస్: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోవర్ పారెల్ (పశ్చిమం), ముంబాయి-400013 మరియు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, I-థింక్ టెక్నో క్యాంపస్, కంజూర్ మార్గ్ (తూర్పు), ముంబాయి-400042 వద్ద ఉన్న రిటైల్ పోర్ట్ ఫోలియో నిర్వహణగా దాని కార్యాలయం ఒకటి.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కి తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన విక్రయ సమాచారం మరియు పబ్లిక్ నోటీసు.

హెచ్‌డిఎఫ్‌సి (బ్యాంకు) యొక్క దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు బ్యాంకుకు తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించి, రుణం/ఓవర్‌డ్రాఫ్ట్ స్వభావంలో క్రెడిట్ సౌకర్యాలను పొందడం కోసం దీని ద్వారా తెలియజేయబడుతుంది.
అంగీకరించిన లోన్ నిబంధనల ప్రకారం బకాయిలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతల నిరంతర డీఫాల్ట్ కారణంగా, దిగువ రుణ ఖాతాలు అపరాధ స్థితిలో ఉన్నాయని బ్యాంకు ఈ రుణగ్రహీతలకు అనేక నోటీసులు జారీ చేసింది, దిగువ పేర్కొన్న తేదీలో తుది విక్రయ నోటీసుతో సహా, బ్యాంక్ ప్లెడ్జ్‌ను చేయించిన మరియు దిగువ ఖాతాలలో మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి రుణగ్రహీతకు 7 రోజుల సమయం ఇచ్చింది. విఫలమైతే బ్యాంక్ ఈ విషయంలో తదుపరి నోటీసు జారీ చేయకుండా తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడానికి స్వేచ్ఛ ఉంటుంది. రుణగ్రహీతలు నిర్లక్ష్యానికి గురయ్యారు మరియు సరియైన చెల్లింపులు చేయడంలో విఫలమయ్యారు, కాబట్టి రుణ ఒప్పందం ప్రకారం బ్యాంకు తన హక్కులను వినియోగించుకోవడంలో ప్లెడ్జీగా రుణగ్రహీతల నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను రికవరీ చేయడానికి 18 జులై, 2023న లేదా ఆ తర్వాత సెక్యూరిటీలను విక్రయించడాని/పారవేయాలని నిర్ణయించింది. రుణగ్రహీతలు మార్జిన్ అవసరంలో మరింత లోపాన్ని సృష్టించడానికి స్టాక్ మార్కెట్‌లో అస్థిరత కారణంగా ఎప్పుడైనా తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మరింత పడిపోతే, ఈ విషయంలో తదుపరి నోటీసు లేకుండా బ్యాంకు తన అభీష్టానుసారం తాకట్టు పెట్టిన సెక్యూరిటీని క్యాలెండర్ రోజు ఒకటి (1) లోపు విక్రయిస్తుంది. రుణగ్రహీతలు ఏదైనా మిగిలిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడం ద్వారా వచ్చిన మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత బ్యాంకుకు బాధ్యత వహిస్తారు.

క్ర.సం	లోన్ ఎకౌంట్ నెం	రుణగ్రహీతల పేర్లు	అసాధారణ మొత్తం 06 జులై 2023 నాటికి	విక్రయ నోటీసు యొక్క తేదీ
1	XXXX3359	కె.వేణుగోపాల్‌రాజు	13,66,252.91	10-Jul-23
2	XXXX1308	డి ఎ పి ఆర్ సరోజిని దేవి	1,928.82	10-Jul-23
3	XXXX2664	భూరాజు జాదల	63,949.17	10-Jul-23
4	XXXX4516	వేమూరి వాణిశ్రీ	2,227.00	10-Jul-23

తేదీ: 11.07.2023
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్.
సం/-
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

టెండర్ల ప్రమేయం లేకుండా కార్మికులను కొనసాగించాలి

- మామిడి గౌరు కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలి
- ఎపి గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామ పంచాయతీల్లో 2015కు ముందు నుండి విధుల్లో వున్న కార్మికులను టెండర్‌తో ప్రమేయం లేకుండా కొనసాగించాలని ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం అరికితోట గ్రామానికి చెందిన గ్రీన్ అంబాసిడర్ మామిడి గౌరు కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని కోరింది. తాడేపల్లిలోని పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ కమిషనరు సూర్యకుమారిని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, అధ్యక్షులు డి వెంకట్రామయ్య, రాష్ట్ర నాయకులు వాకాటి రాము, ఎం నాగభూషణం, ఎస్ సురేంద్రబాబు, ఎం నాగన్న తదితరులు కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీల్లో కార్మికులను టెండర్‌తో ప్రమేయం లేకుండా కొనసాగించాలనే హైకోర్టు తీర్పును చాలా జిల్లాల్లో అమలు చేయడం లేదని, అన్ని జిల్లాల్లో అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. క్లాప్, మిత్ర గ్రామ పంచాయతీ కార్మికులు, టైమ్‌స్కేల్ సిబ్బందికి వున్న వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. గౌరు కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం, పక్కా ఇల్లు ఇవ్వాలని కోరారు. 1999లో జారీ చేసిన 551 జిఓ ప్రకారం గుర్తింపు కార్డులు, కనీస వేతనాలు, ఇపిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని కోరారు. కార్మికుల జీవితాలతో చెలగాటమాడే టెండర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనే సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కోరారు. టైమ్ స్కేల్ సిబ్బందికి 010 పద్దు కింద ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలన్నారు. హైకోర్టు తీర్పును అన్ని జిల్లాల్లో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, మామిడి గౌరు కుటుంబానికి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా కమిషనరు సూర్యకుమారి వారికి హామీ ఇచ్చారు.

వలంటీర్లను కించపరచొద్దు : మంత్రి బొత్స

- డిజిపికి పోతుల సునీత ఫిర్యాదు

ప్రజాశక్తి-విజయనగరం/ అమరావతి బ్యూరో

వలంటీర్ వ్యవస్థను, వలంటీర్లను జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కించపరిచేలా మాట్లాడటం తగదని విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. విజయనగరం కలెక్టరేట్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలను ఖండించారు. వలంటీర్ అంటే ఆ కుటుంబాలకు చెందిన వ్యక్తేనని, అక్కడి 50 ఇళ్లలో ఒకరని, ఎక్కడ నుంచో రాలేదని చెప్పారు. రాజకీయాల్లో ప్రభుత్వ విధానాలపై, పాలనపై విమర్శలు ఉండాలే తప్ప, అభ్యంతరకర మాటలు సరికావని అన్నారు. విలువలు, వ్యక్తిత్వం లేనివారు రాజకీయాల్లోకి వస్తే ఇలాగే ఉంటుందని అన్నారు. ఇలాంటి గాలిమాటలు ప్రజాస్వామ్యానికి నష్టం కలిగిస్తాయని పేర్కొన్నారు.

పవన్‌కల్యాణ్ క్షమాపణ చెప్పాలి : పేర్ని నాని

మహిళల మిస్సింగ్ కేసుల్లో వలంటీర్లపై పవన్‌కల్యాణ్ దుష్ప్రచారం చేయడం తగదని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. వలంటీర్లకు పవన్‌కల్యాణ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రేమ వ్యవహారాల్లో తల్లిదండ్రులు చేసే ఫిర్యాదుల వల్లే మిస్సింగ్ కేసులు ఎక్కువగా కనపడుతున్నాయి తప్ప మిస్సింగ్ కేసులనేవి వాస్తవం కాదన్నారు. టిడిపి, జనసేన మేనిఫెస్టోలో వలంటీర్ వ్యవస్థను రద్దు చేస్తామని పెట్టగలరా? అని ప్రశ్నించారు.

పవన్‌కల్యాణ్‌పై చర్యలు తీసుకోండి : సునీత

రాష్ట్రంలో మహిళలను, ప్రజలను రెచ్చగొట్టేలా విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్న పవన్‌కల్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని వైసిపి మహిళా విభాగపు అధ్యక్షులు, ఎమ్మెల్సీ పోతుల సునీత డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో కలిసి డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమస్య పరిష్కారానికి పోరాడతా

- 'జనవాణి.. జనసేన భరోసా'లో పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, అర్బన్

ప్రతి సమస్య పరిష్కారానికి జనసేన కృషి చేస్తుందని, తన దృష్టికి వచ్చిన సమస్యకు తాను చేయగలిగిన సాయం చేస్తానని,. మరికొన్నింటిని పార్టీ నుంచి సంబంధిత శాఖలకు పంపుతానని అవసరమైన చోట రాజకీయ పోరాటాలు చేస్తామని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. వారాహి రెండో విడత యాత్రలో భాగంగా తొలిరోజు ఏలూరులో బహిరంగ సభ నిర్వహించగా రెండోరోజు మంగళవారం మినీబైపాస్ రోడ్డులోని క్రాంతి కల్యాణ మండపంలో 'జనవాణి.. జనసేన భరోసా' కార్యక్రమం నిర్వహించారు. వివిధ సమస్యలకు సంబంధించి 24 వినతులు వచ్చాయి. బాధితుల బాధలను పవన్‌కల్యాణ్ విని సమాధానమిచ్చారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు పవన్ కల్యాణ్‌ను కలిసి ఎస్‌సి వర్గీకరణ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. 29 ఏళ్లుగా పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఆహార భద్రత చట్టానికి విరుద్ధంగా ఇంటింటికీ రేషన్ పంపిణీ వాహనాలను తీసుకొచ్చిందని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా 29 వేల మంది రేషన్ డీలర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, వాహనాలపై రేషన్ పంపిణీ వ్యవస్థను రద్దు చేసి, గౌరవ వేతనం ఇవ్వాలని రేషన్ డీలర్లు వినతిపత్రం అందించారు. సీడ్ అందుబాటులోలేక, మేతలు, మందుల ధరలు పెరిగిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆక్వా రైతులు వాపోయారు. జనసేన అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అసెంబ్లీలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య సంఘం సభ్యులు సత్యదేవ్ అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, జనవాణి కోఆర్డినేటర్ డి.వరప్రసాద్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరిస్తున్న పవన్‌కల్యాణ్

ప్రమాదకరంగా వలంటీర్ వ్యవస్థ

వలంటీర్ వ్యవస్థ ప్రమాదకరంగా మారుతోందని, అంతా జాగ్రత్తగా ఉండాలని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. ఏలూరు నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేనకు బలమైన కేడర్ ఉంటేనే వైసిపికి బైబై చెప్పగలమన్నారు. జనం మార్పు కోసం తహతహలాడుతున్నారని తెలిపారు. వలంటీర్ల పొట్ట కొట్టాలన్న ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు. నెలకు రూ.5,200 జీతానికి యువతను గ్రామాల్లో కట్టిపడేస్తున్నారని తెలిపారు. వలంటీర్లతో జగన్ సమాంతర వ్యవస్థను నడిపిస్తున్నారన్నారు. మన ఇంట్లో డేటా మొత్తం వారివద్ద ఉంటుందన్నారు. దీని వల్ల అనేకచోట్ల సమస్యలు వస్తున్నాయని తెలిపారు.

ఫోర్బ్స్ మహిళా సంపన్నుల్లో నలుగురు ఇండో అమెరికన్లు

న్యూఢిల్లీ : ఫోర్బ్స్ సంపన్న మహిళల జాబితా- 2023లో నలుగురు భారతీయ-అమెరికన్ వనితలకు చోటు దక్కింది. ఈ జాబితాలో జయశ్రీ ఉల్లాల్, నీర్జా సేథి, నేహా నార్ఖేడే, ఇంద్ర నూయి ఉన్నారు. అమెరికాలో అత్యంత విజయవంతమైన, సగటు సంపద 124 బిలియన్ డాలర్లు కలిగిన వంద మంది మహిళా వ్యాపారవేత్తలు, ఎగ్జిక్యూటివ్‌ల సరసన వీరు నిలిచారు. వీరి సంపద గత ఏడాది కంటే 12 శాతం పెరిగింది. టెక్ దిగ్గజం సిస్కో మాజీ నిపుణురాలు జయశ్రీ ఉల్లాల్ 2.2 బిలియన్ డాలర్ల సంపదతో 15వ స్థానంలో నిలిచారు. సింటెల్ సహ వ్యవస్థాపకురాలు నీర్జా సేథి 990 మిలియన్ డాలర్ల సంపదతో 25వ స్థానంలో ఉన్నారు. ఇన్‌ఫ్లూయెంట్ ఫౌండర్ నేహా నార్ఖేడే 520 మిలియన్ డాలర్లతో నికర ఆస్తులతో 50వ స్థానంలో నిలిచారు. పెప్సీకో మాజీ ఛైర్మన్, సిఇఒ ఇంద్రా నూయి 350 మిలియన్ డాలర్ల సంపదతో 77వ స్థానంలో ఉన్నారు.

కవిత పిటిషన్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణంలో తనకు ఇడి ఇచ్చిన సమన్లు రద్దు చేయాలని, తనపై ఎలాంటి బలవంతపు చర్యలూ ఇడి తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈ పిటిషన్ సోమవారం విచారణకు రావాల్సి ఉంది. న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ అందుబాటులో లేని కారణంగా సోమవారం కోర్టు నెంబరు 2 కార్యకలాపాలు రద్దయ్యాయి.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదు కార్యాలయం చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్‌సుల బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013
శాఖ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డో.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనం, విజయవాడ-520008

స్థిరాస్తి అమ్మకం కోసం విక్రయ నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) క్రింద)
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) నిబంధనలను చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వడింది. టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి తీసుకున్న స్వాధీనం చేసుకున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి 27.07.2023న "ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా విక్రయించబడతాయి. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఇ-వేలం 27.07.2023న మ. 2గం.లకు . ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎండి యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌ను కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను టిసిహెచ్ఎఫ్ఎల్ అధీకృత అధికారికి బ్రాంచ్ అడ్రసు: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్, డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లెరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద 26.07.2023, సా.5గం.ల లోపు సమర్పించాలి.
క్రింద వివరించిన క్లుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి/ స్థిరాస్తి విక్రయం "పరిస్థితి ఉన్న చోటనే" ఉంటుంది.

క్ర.సం	లోన్ ఎకౌంట్ నెం. మరియు శాఖ	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) చట్టపరమైన వారసులు/ న్యాయ ప్రతినిధి/ తనఖాదారు(లు) పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	ఎర్నెస్ట్ మొత్తం	స్వాధీనత రకం
3.	9115344 & 9675408	శ్రీ. మహమ్మద్ రియాజ్ బాష, శ్రీమతి. కరీమున్నిసా మహమ్మద్	లోన్ నం.9115344 క్రింద చెల్లించవలసిన మరియు బకాయి రూ.11,08,883/- (పదకొండు లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే) మరియు లోన్ నం.9675408 క్రింద రూ.6,46,338/- (ఆరు లక్షల నలభై ఆరు వేల మూడు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) వీ ద్వారా మొత్తం రూ.17,55,221/- (పదిహేడు లక్షల యాభై ఐదు వేల రెండు వందల ఇరవై ఒక రూపాయలు మాత్రమే) మరియు 07.05.2021	రూ. 12,60,000/- (పన్నెండు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)	రూ. 1,26,000/- (ఒక లక్షా ఇరవై ఆరు వేల రూపాయలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్-ఎ : కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామ పంచాయతీ ఆర్.ఎస్.నం.126/2ఎ, పాత మూల్యాంకనం నం.2627, కొత్త మూల్యాంకనం నం.571, సైట్ కొలిచే 407 చ.గ.లు ఉన్న హద్దులు: తూర్పు: కె.సాంబశివరావు మరియు ఇతరుల ఆస్తి 50-9' అ.లు., దక్షిణం: 16-6 అ.లు. వెడల్పు పంచాయతీ రోడ్డు 72-0' అ.లు., పడమర: ఎన్.మంగయ్య నాయుడు ఆస్తి 53-0' అ.లు., ఉత్తరం: యు. సత్యవాణి ఆస్తి 69-3' అ.లు. ఈ సరిహద్దులు పేర్కొనబడని ఉమ్మడి వాటా విస్తీర్ణం 25.43 చ.గ.లు. లేదా 21.26 చ.మీ.లు. మొత్తం నుండి బయటకు కొలిచే 407 చ.గ.లు. 340.304 చ.మీ.లు.
షెడ్యూల్-బి : పైన పేర్కొన్న మొత్తం ఎ షెడ్యూల్ ఆస్తి "పవనపుత్ర ఎన్‌క్లేవ్" పేరు మరియు శైలితో నిర్మించబడిన అపార్ట్‌మెంట్ యొక్క 3వ అంతస్తులో ఆ ఫ్లాట్ నం.టిఎఫ్-4, ఉన్న హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: టిఎఫ్-2 మరియు టిఎఫ్-4 మధ్య ఉమ్మడి గోడ, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై. పై సరిహద్దుల ఫ్లాట్ నం.టిఎఫ్-4 కొలిచే 760 చ.అ.లు. ప్లింత్ ఏరియా, 20 చ.అ.లు. కామన్ ఏరియా, 20 చ.అ.లు. టూ వీలర్ పార్కింగ్, తో అన్నీ ఉపకరణాలు, ఫిక్చర్లు, ఫిట్టింగులతో కలిసి కామన్ సౌకర్యాలలో ఉమ్మడి హక్కులు అనగా.., మెట్లకేస్, లిఫ్ట్, డ్రైనేజి, వాటర్, తో కలిసి వాటికి సంబంధించిన అన్నీ సౌలభ్య హక్కులు.

క్ర.సం	లోన్ ఎకౌంట్ నెం. మరియు శాఖ	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	ఎర్నెస్ట్ మొత్తం	స్వాధీనత రకం
4.	10056428	శ్రీ. బల్లి వికాస్ (రుణగ్రహీత), శ్రీ. బల్లి నాగేశ్వరరావు (సహ రుణగ్రహీత)	రూ. 23,28,905/- (ఇరవై మూడు లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు మాత్రమే)	రూ.15,00,000/- (పదిహేను లక్షల రూపాయలు మాత్రమే)	రూ.1,50,000/- (ఒక లక్షా యాభై వేల రూపాయలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ : షెడ్యూల్ : ఎపి., కృష్ణాజిల్లా, ఎస్ఆర్ఓ మైలవరం-521 230, రెడ్డిగూడెం మండలం, పటనగులూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఎస్‌సి వీధి, ఆర్.ఎస్.నం.125/2, సబ్ డివిజన్ తర్వాత ఆర్.ఎస్.నం.125/2సి, డో.నం.1-153/ఎ వద్ద, విస్తీర్ణం ఎసి. 0.14 సెంట్లు. బయటకు ఎసి. 0.33 సెంట్లు. తో అన్నీ సౌలభ్య హక్కులతో కలిసి ఆర్‌సిసి రూఫ్డ్ భవనంతో గ్రౌండ్ మరియు 1వ అంతస్తులు ఉన్న హద్దులు: అంశం నం.1 : విస్తీర్ణం 150 చ.గ.లు. హద్దులు: తూర్పు: డ్రైనేజి కాలువ, దక్షిణం: బల్లి ఫ్రాన్సిస్ మరియు ఇతరుల ఆస్తి, పడమర: బస్ షెల్టర్, ఉత్తరం: పిఎన్‌జిఎస్‌వై రోడ్డు, అంశం నం.2 : విస్తీర్ణం 150 చ.గ.లు. హద్దులు: తూర్పు: ఆరేతమ్మ కాలువ, దక్షిణం: పిఎన్‌జిఎస్‌వై రోడ్డు, పడమర: కొలుసు కోనమ్మ స్థలం, ఉత్తరం: మిక్కిలి జాన్ స్థలం, సైట్ యొక్క అంశం నం.1 మరియు 2 మొత్తం 300 గ.లు. తో అందులో ప్రతిపాదిత నిర్మాణం.

క్ర.సం	లోన్ ఎకౌంట్ నెం. మరియు శాఖ	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	ఎర్నెస్ట్ మొత్తం	స్వాధీనత రకం
6.	10147431	శ్రీ.ఏపూరి నాగరాజు (రుణగ్రహీత), శ్రీమతి. ఏపూరి ఇంద్రజ (సహ రుణగ్రహీత)	Rs.39,44,870/- & 23.09.2021	రూ.14,60,000/- (పద్నాలుగు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)	రూ.1,46,000/- (ఒక లక్షా నలభై ఆరు రూపాయలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రార్, సుబ్బాయి గూడెం గ్రామ పంచాయతీ మరియు గ్రామం ఆర్.ఎస్.నం.35/2ఎ1ఎ, 35/2సి1లో ఉన్న ఎపిసిఆర్‌డిఏ విజయవాడ వైడ్ ఎల్.పి.నం.53/2016 ద్వారా ఆమోదం పొందిన లే అవుట్, లే అవుట్ ప్లాన్ ప్లాట్ నం.203 కొలిచే 200 చ.గ.లు., ప్లాట్ నం.204 కొలిచే 150 చ.గ.లు. ప్లాట్ నం.211 కొలిచే 150 చ.గ.లు. ప్లాట్ నం.212 కొలిచే 200 చ.గ.లు. మొత్తం 04 ఓపెన్ ప్లాట్లు కొలిచే 700 చ.గ.లు. ఉన్న హద్దులు: తూర్పు: 40-0 అ.లు. వెడల్పు రోడ్డు 70-0' అ.లు., దక్షిణం: 40-0 అ.లు. వెడల్పు రోడ్డు 90-0' అ.లు., పడమర: 40-0 అ.లు. వెడల్పు రోడ్డు 70-0' అ.లు., ఉత్తరం: ప్లాట్ నం.205 మరియు 210 90-0' అ.లు. ఈ పేర్కొన్న సరిహద్దుల ఖాళీ సైట్ పరిధిలో 700 చ.గ.లు. లేదా 585.29 చ.మీ.లు. తో పాటు దాని అనుబంధాలు మరియు సౌలభ్య హక్కులు.

క్ర.సం	లోన్ ఎకౌంట్ నెం. మరియు శాఖ	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	ఎర్నెస్ట్ మొత్తం	స్వాధీనత రకం
7.	10229198	కొలగాని ఏడుకొండలు (రుణగ్రహీత), శ్రీమతి. కొలగాని వీరరాఘవమ్మ (సహ రుణగ్రహీత)	Rs.12,70,441/- & 16.11.2021	రూ.5,75,000/- (ఐదు లక్షల డెభై ఐదు వేల రూపాయలు మాత్రమే)	రూ.57,500/- (యాభై ఏడు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: కృష్ణాజిల్లా, జగయ్యపేట సబ్ రిజిస్ట్రార్, సుబ్బాయిగూడెం గ్రామ పంచాయతీ మరియు గ్రామం ఆర్.ఎస్.నం.35/2ఎ1ఎ, 35/2ఎ1బి, 35/2సి1, లో ఉన్న ఎపిసిఆర్‌డిఏ విజయవాడ వైడ్ ఎల్.పి.నం.53/2016 ద్వారా ఆమోదం పొందిన లే అవుట్, లే అవుట్ ప్లాన్ ప్లాట్ నం.207 కొలిచే 248.75 చ.గ.లు ఉన్న హద్దులు: తూర్పు: ప్లాట్ నం.208, దక్షిణం: ప్లాట్ నం.206, పడమర: 40-0 అ.లు. వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇతరుల ఆస్తి. పేర్కొన్న సరిహద్దుల ఖాళీ సైట్ పరిధిలో 248.75 చ.గ.లు. లేదా 207.97 చ.మీ.లు. తో పాటు దానిపై అనుబంధాలు మరియు సౌలభ్య హక్కులు.

క్ర.సం	లోన్ ఎకౌంట్ నెం. మరియు శాఖ	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	ఎర్నెస్ట్ మొత్తం	స్వాధీనత రకం
8.	10390190	శ్రీ.బోడేపుడి నగేష్ (రుణగ్రహీత), శ్రీమతి. బోడేపుడి భారతి (సహ రుణగ్రహీత)	Rs.22,30,210/- & 19.03.2020	రూ. 7,99,000/- (ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)	రూ. 79,900/- (డెభై తొమ్మిది లక్షల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: గుంటూరు జిల్లా, నరసారావుపేట రెవెన్యూ జిల్లా, అమరావతి ఎస్ఆర్ఓ, దిగుడు గ్రామం లో ఉన్న డో.నం.116-3 విస్తీర్ణం ఎసి. 1-83 సెంట్లు. మరియు డో.నం.116-1 విస్తీర్ణం ఎసి. 0-57 సెంట్లు. స్థలం మొత్తం ఎసి. 2-40 సెంట్లు. హరిత ఇన్‌ఫ్రా అండ్ డెవలపర్స్ ఫేజ్-1 యొక్క పేరుతో ఇంటి ప్లాట్లుగా విభజించబడిన ఎపిసిఆర్‌డిఏ వైడ్ ఎల్.పి.నం.20/2018/జిఎన్‌టి ద్వారా ఆమోదించబడిన లే అవుట్ ప్లాన్ ఆ ఒక ప్లాట్ నం.4 కొలిచే 345 చ.గ.లు. ఉన్న హద్దులు: తూర్పు: ఖాళీ సైట లే అవుట్ ప్లాన్ 46-0" అ.లు., దక్షిణం: గంగిరెడ్డి రామిరెడ్డి ఆస్తి 62-2" అ.లు., పడమర: 60-0 అ.లు. వెడల్పు సర్కారు డొంక 47-3" అ.లు., ఉత్తరం: ప్లాట్ నం.03 లే అవుట్ ప్లాన్ 72-10" అ.లు. ఈ నాలుగు సరిహద్దుల ప్లాట్ నం.4 సైట్ విస్తీర్ణం 345 చ.గ.లు. లేదా 288.42 చ.మీ.లు.

క్ర.సం	లోన్ ఎకౌంట్ నెం. మరియు శాఖ	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	ఎర్నెస్ట్ మొత్తం	స్వాధీనత రకం
9.	97172 13	శ్రీ.రఘునాథ గుప్తా అర్వపల్లి, శ్రీమతి. భారతి అర్వపల్లి	రూ.20,97,385/- (ఇరవై లక్షల తొంభై ఏడు వేల మూడు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు 18.07.2022	రూ.14,50,000/- (పద్నాలుగు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)	రూ.1,45,000/- (ఒక లక్షా నలభై ఐదు వేల రూపాయలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ : గుంటూరు జిల్లా, గుంటూరు ఎస్ఆర్ఓ, బొగరలబీడు, స్టాటిపేట, 2వ లైన్ వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ బేరింగ్ విస్తీర్ణం 110 చ.గ.లు. (91.97 చ.మీ.లు.) గుంటూరు టిఎస్, నం.722/3లో సైట్ యొక్క మింజువాలె ఎసి. 6.26518 సెంట్లు., రీ సర్వే నం.టిఎస్.నం.722/4, బ్లాక్ నం.12, కొత్త వార్డు నం.5, పాత వార్డు నం.3, హద్దులు: తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు 19.6 అ.లు., పడమర: దవాల మరియమ్మ టైల్డ్ ఇల్లు 21.0 అ.లు., ఉత్తరం: పులి పద్మజ ఇల్లు 21.0 అ.లు., దక్షిణం: ప్రతిపాటతి తేరోజమ్మ ఇల్లు 49.6 అ.లు.

రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) ఈ నోటీసు ప్రచురించిన 15 రోజులలోపు మొత్తం బకాయిలను తదుపరి వడ్డీతో చెల్లించడానికి ఇక్కడ చివరి అవకాశం ఇవ్వబడింది. లేని పక్షంలో స్థిరాస్తి షెడ్యూల్ ప్రకారం విక్రయించబడుతుంది. పైన పేర్కొన్న విధంగా చెల్లించాల్సిన మొత్తం, వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకపు ఖర్చుతో సహా) పైన పేర్కొన్న మొత్తాన్ని 'అధీకృత ఆఫీసర్‌కు టెండర్ చేస్తే ఇ వేలం నిలిపివేయబడుతుంది లేదా అటువంటి సురక్షితమైన రుణం, వడ్డీ మరియు ఖర్చులు చెల్లించినట్లు ఇ-వేలం తేదీకి ముందే అతని సంతృప్తికి రుజువు ఇచ్చినట్లయితే.
ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ అమ్మకానికి సంబంధించి ఏ విధమైన విధిని కలిగి ఉన్నా, అయితే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయాలి, అమ్మిన ప్రవచనంలో ఆసక్తిని సంపాదించడానికి కొనుగోలుదారుడు ప్రయత్నిస్తాడు.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో సూచించిన షరతులకు లోబడి ఉండవలెను మరియు తదుపరి షరతులు అనుసరించవలెను:
గమనిక: ఇ-వేలం 27.07.2023న మ.2.00గం.ల నుండి 3.00గం.ల మధ్యన ప్రతి 10 నిమిషాల పొడగింపుతో పోర్టల్ https://bankauctions.in/ ద్వారా జరుగుతుంది.

నియమాలు మరియు నిబంధనలు:
1) దిగువ షెడ్యూల్‌లో ప్రత్యేకంగా పేర్కొన్నట్లుగా క్రింది సంతకందారునికి ఉన్నంత సమాచారం మేరకు సరైనవి, కాని క్రింది సంతకందారుడు ఈ ప్రొక్లేమేషన్‌లో ఏదేని పొరపాటు, మిస్‌స్టేట్‌మెంట్ లేదా లోపానికి సమాధానం ఇవ్వరు. మొత్తం బిడ్ లేదా బిడ్డరుదారుకు ఏదేని వివాదాలు తలెత్తితే, ఆ లాట్ మళ్లీ ఒకసారి వేలం కొరకు ఉంచబడును.
2) ఆస్తిని రిజర్వు ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు.
3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేల రూపాయాలు)
4) ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లు పైన పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ మనీతో పాటు "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" కి అనుకూలంగా ఉండే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అందించబడతాయి. చెల్లించవలసిన శాఖ చిరునామా: ఎన్ఈఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్/ ఐఎమ్‌పిఎస్ ద్వారా ఇఎమ్‌డి కోసం, దయచేసి ఆధీకృత అధికారిని సంప్రదించండి. వేలం సఫలీకృతంకాని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగిఇవ్వబడును.
5) ఆధికృతగల బిడ్డరుదారు బిడ్‌కు చట్టపరంగా అర్హతపొందినగా అన్నివిధాలా కల్పించిన ఏదేని లాట్ కొనుగోలుదారుగా ప్రకటించబడతారు మరియు తదుపరిగా అతని ద్వారా బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా ఉండరాదు. ఆఫర్‌చేసిన ధర సరిగాలేనట్లుగా స్పష్టంగా కనిపిస్తే అత్యధిక బిడ్ యొక్క క్షిణత అనుమతించుట అధీకృత అధికారి యొక్క విచక్షణ మేరకు ఉంటుంది.
6) రికార్డు అయిన కారణాల కొరకు అమ్మకంను వాయిదా వేయుట/నిలుపివేయుట అనునది 'అధీకృత అధికారి' యొక్క విచక్షణ మేరకు ఉంటుంది.
7) ఆస్తి యొక్క తనిఖీ **19.07.2023న ఉ.11 గం.ల నుండి సా.5.00గం.ల మధ్యలో** చేపట్టవచ్చును.
8) కొనుగోలుదారుగా ప్రకటించబడు వ్యక్తి, సదరు డిక్లేరేషన్ తరువాత వెంటనే, కొనుగోలుచేసిన మొత్తం/బిడ్‌లో ఇరవై ఐదు శాతంను 24 గం.లలోపు **'అధీకృత అధికారి'**కి డిపాజిట్ చేయవలెను మరియు సదరు డిపాజిట్ విషయంలో విఫలమైన యెడల, ఆస్తి వెంటనే ప్రైవేట్ ట్రీటీ ద్వారా తాజా వేలం/అమ్మకానికి ఉంచబడుతుంది.
9) పై విధంగా చేసిన ప్రారంభ డిపాజిట్ విషయంలో, కొనుగోలు యొక్క మిగిలిన మొత్తంను అస్తి అమ్మకం నిర్ధారణ తేది నుండి 15వ రోజున లేదా ఆలోగా అధీకృత అధికారి కొనుగోలుదారు చెల్లించవలెను, లేదా ఒకవేళ 15వ రోజు ఆదివారం లేదా ఇతర సెలవు రోజువస్తే, 15వ రోజు తరువాత మొదటి రోజున చెల్లించవలెను.
10) పైన పేర్కొన్న సమయంలో ఏదైన విఫలం చెందితే, ప్రైవేట్ ట్రీటీ ద్వారా ఆస్థిని తాజాగా వేలం/విక్రయం జరుపబడును. డిపాజిట్ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఇఎండి సహా వదులుకోవాల్సి ఉంటుంది మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్థి దావాలు కోల్పోవలసి ఉంటుంది.
11) ఆస్తికి సంబంధించిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి తెలిసినంత వరకు ఏదేని రుణాభారాలు వివరాలు: నిల్. ఆస్తికి పెట్టబడిన క్లెయిలు ఏవేని ఉన్నట్లయితే మరియు దీని స్వభావం మరియు విలువపై కలిగియున్న ఏదేని ఇతర తెలిసిన వివరాలు : లేవు. పైవి కాక ఇతరములు ఏవీలేవు.
12) ఏదైనా ఇతర వివరాల కోసం లేదా ఇ-వేలం పై ఆన్ లైన్ శిక్షణ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సెర్స్. 4క్లోజర్, బ్లాక్ నం.605 ఎ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500038, ద్వారా దీని క్వార్డినేటర్లు శ్రీ. యు. సుబ్బారావు, మొబైల్: 8142000061, subbarao@bankauctions.in **లేదా మనీష్ బన్సాల్, ఇ మెయిల్ ఐడి:** Manish.bansal@tatacapital.com **ని సంప్రదించవచ్చు.** ఆధీకృత అధికారి ఫోన్ నెం. 8588983696, దయచేసి మీ ప్రశ్నను వాట్సప్ నెం. 9999078669 లో పంపండి.
13) 1% టిడిఎస్ వర్తింబడును మరియు గరిష్టంగా ప్రకటించిన బిడ్ మొత్తం మీద అత్యధిక బిడ్డర్ ద్వారా చెల్లించబడుతుంది. యజమాని/రుణగ్రహీత(లు) యొక్క పాన్‌లో అత్యధిక బిడ్డర్ ద్వారా పేమెంట్ చెల్లించాల్సిన అవసరం ఉంటుంది మరియు ఒక చలాన్ కాపీ మా కంపెనీకి దాఖలు చేయాల్సి ఉంటుంది.
14) పై వివరాలకు సెక్యూర్డ్ క్రెడిటార్'స్ వెబ్‌సైట్ https://bit.ly/3PJQBx5 **లో పొందుపరిచిన క్రింది లింక్‌ను చూడవచ్చు.**
15. దయచేసి https://www.tatacapital.com/property-disposal.html లింక్‌ని కూడా సందర్శించండి.
దయచేసి గమనించండి: టిసిహెచ్ఎఫ్ఎల్ ఈ ఆస్తి అమ్మకం/ వేలం కోసం పేర్కొన్న వేలం భాగస్వామితో పాటు ఏ బ్రోకర్/ఏజెంట్‌ను నిమగ్నం చేయలేదు. ఆసక్తి ఉన్న పార్టీలు ఈ విషయంలో అన్ని సందేహాలు మరియు విచారణల కోసం దిగువ సంతకం చేసిన ఆధీకృత అధికారిని మాత్రమే సంప్రదించాలి.

ప్రదేశం: విజయవాడ
తేది: 08.07.2023
సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంపాదకీయం

వంటింట్లో ధరల మంట

చుక్కలు చూస్తున్న కాయగూరల ధరలు వంటింట్లో మంట పుట్టిస్తున్నాయి. నెల రోజులుగా అంతకంతకూ పెరుగుతున్న ధరలతో ఏమీ కొనలేక జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. టమాటా, బీన్స్, క్యారెట్, పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి సమస్తం రేట్లు పైపైకే. అక్కడ ఇక్కడ అనే తేడా లేదు. నగరాలు, పట్టణాలు మొదలుకొని గ్రామ సీమల వరకు అంతటా ధరాఘాతమే. టామాటా ధర కిలో పాతిక ముప్పై ఉన్నది కాస్తా అమాంతం వందకు ఎగబాకింది. ఏడాది పొడవునా నలభై యాభై రూపాయలు అమ్మిన కిలో పచ్చిమిర్చి ఎకాయికిన రెండొందల దరిదాపులకెళ్లింది. కిలో అల్లం 350 అమ్మడం కనీవినీ ఎరుగని వింత. చెప్పుకుంటూపోతే కూరగాయల ధరల చిట్టా చాలా పెద్దది. ఇప్పటికే బియ్యం, పప్పు, ఉప్పు, చింతపండు యావత్ పచారీ సరుకుల రేట్లు కొండెక్కి దిగట్లేదు. సందట్లో సడేమియాలా కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను ఇబ్బడిముబ్బడిగా పెంచేసింది. ఈ మంటకు కూరగాయల మంట అదనం కావడంతో పేద, సామాన్య జనాలకు రోజువారీ బతుకు భారమైపోయింది. నీళ్లచారు, కారమన్నానికి సైతం వారు దూరం కావాల్సిన దుస్థితి దాపురించింది.

దక్షిణాదిలో వర్షాభావం, ఉత్తరాదిలో బిపర్‌జోయ్ తుపాను వలన ఉత్పత్తి తగ్గడంతో కూరగాయల ధరలు పెరిగాయన్న వాదన సరికాదు. టమాటా, ఉల్లిపాయల వంటి కొన్నింటి ధరలు జూదాన్ని తలపిస్తుంటాయి. ఆ పంటలు పండించిన రైతులకు ఏడాదిలో ఏనాడూ ధర రాదు. కిలోకు రూపాయి పడ్డ సందర్భాలనేకం. కోత కూలి, రవాణా ఖర్చులు సైతం పడక రైతులు టమాటా, ఉల్లిపాయలను రోడ్లపై పారబోస్తున్న దృశ్యాలు తరచు కనిపిస్తాయి. వినియోగదారులకొచ్చేసరికి కిలో పాతిక ముప్పైకి తగ్గేదే లేదు. కొన్నిసార్లు అసాధారణంగా వంద మార్క్ దాటుతుంది. టమాటా, ఉల్లిపాయలే కాదు ఏ పంట చూసినా ఇదే పరిస్థితి. ఈ వైపరీత్యానికి వ్యాపారులు, దళారీలే కారణం. ఈ మధ్యన రిలయన్స్, అదానీ, ఫ్యూచర్ గ్రూపు వంటి కార్పొరేట్ సంస్థలు మార్కెట్‌ను హస్తగతం చేసుకుంటున్నాయి. అతి తక్కువకు రైతుల నుంచి కొనుగోలు చేసి కోల్డ్ స్టోరేజి గోదాముల్లో నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయి. ఒకేసారి ధరలు పెంచేసి దోచుకుంటున్నాయి. ఈ దోపిడీని అడ్డుకునేందుకు ప్రభుత్వాలు సుముఖంగా లేవు. పైగా ఆ యా సంస్థలకు అనుకూలంగా విధానాలు రూపొందించి అమలు చేస్తున్నాయి. మోడీ ప్రభుత్వం తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలు రద్దయ్యాయి కనుక సరిపోయింది. లేకుంటే రైతులు, వినియోగదారులు ఇంకెంత క్షోభించేవారో!

ఇటు రైతులు ఇటు వినియోగదారులు నష్టపోతున్న నేపథ్యంలో రెండు పక్షాలనూ ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత. కానీ ప్రభుత్వం సరైన సమయంలో తగిన విధంగా స్పందించనందున రైతులు, ప్రజలు ట్రేడర్ల సట్టా వ్యాపారానికి సమిధలవుతున్నారు. వైసిపి ప్రభుత్వం రాగానే మార్కెట్ ఇంటెలిజెన్స్, మద్దతు ధరలు అన్నా ఆచరణలో అదేమీ లేదు. బ్లాక్ మార్కెట్, అక్రమ నిల్వలు, చట్ట వ్యతిరేక రవాణా వేటిపైనా విజిలెన్స్, కంట్రోలు లేకనే వ్యాపారులు రెచ్చిపోతున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు అంతా అయిపోయాక కొన్ని చర్యలు చేపట్టి చేతులు దులుపుకోవడం సర్కారుకు రివాజైంది. టమాటా ధర వంద అయ్యాక తీరిగ్గా రైతు బజార్లలో యాభైకి అమ్మిస్తానంటోంది. ఒక మనిషికి రోజుకు ఒక కిలో ఇస్తున్నారు. దానికీ ఆధార్ కార్డు నిబంధన పెట్టారు. అన్ని రైతు బజార్లలో ఇస్తున్నారా అంటే అదీ లేదు. కేరళలో వామపక్ష ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకొని రైతుల నుంచి కూరగాయలు సేకరించి సంచార మార్కెట్‌ల ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు అందిస్తోంది. రైతు, వినియోగదారు ఇద్దరినీ ఆదుకుంటోంది. ప్రభుత్వ జోక్యం పెరిగితే వ్యాపారులు దిగొస్తారు. ఈ పని మన దగ్గర జరగట్లేదు. ధరల స్థిరీకరణ నిధి ఏమైందో తెలీదు. రైతు, వినియోగదారు ఇద్దరి రక్షణకూ భరోసా కల్పించే చర్యలను ప్రభుత్వం చేపడితేనే ధరలు అదుపులోకి వస్తాయి. లేకుంటే ప్రజలకు అధిక ధరల పెను భారం తప్పదు.

మహనీయుల మాట



కార్మికులకు, పెట్టుబడిదారులకు 'ఉమ్మడి ప్రయోజనాలు' వుండవు. వారిరువురి ప్రయోజనాలు పూర్తి విరుద్ధమైనవి.

- కారల్ మార్క్స్

Karl Marx

హిందూత్వ- కార్పొరేట్ కూటమిది ఏ విధానం?



కొత్త గుత్త పెట్టుబడిదారీ సంస్థలైన అదానీ, అంబానీలు మోడీ ప్రభుత్వానికి మద్దతును అందించడంలో బాగా చురుకుగా వ్యవహరిస్తున్నారు. దానికి ఫలితంగా ఈ సంస్థలు పొందుతున్న ప్రయోజనాలు కూడా ఇబ్బడిముబ్బడిగా ఉన్నాయి. వీటితో పోల్చితే ఎప్పటి నుండో గుత్త సంస్థలుగా ఉన్నవి ఈ విషయంలో వెనకబడ్డాయి. దానర్థం ఆ పాత గుత్త సంస్థలు మోడీని బలపరచడానికి విముఖంగా ఉన్నట్టు కాదు. నిజానికి టాటా సంస్థల అధినేత నాగపూర్ లోని ఆరెస్సెస్ కేంద్ర కార్యాలయానికి వెళ్ళి తమ మద్దతు ప్రకటించడం ఆ సంస్థ హిందూత్వ ప్రభుత్వానికి ఎంత సన్నిహితంగా ఉందో సూచిస్తుంది.

ప్రతీ ఆధునిక సమాజంలోనూ ఫాసిస్టు శక్తులు ఉంటాయి. సాధారణ పరిస్థితుల్లో అవి సమాజ జీవితపు ప్రధాన స్రవంతికి దూరంగానో, కాస్త ఎడంగానో నామమాత్రపు శక్తులుగా కొనసాగుతూ వుంటాయి. ఒకసారి గుత్త పెట్టుబడిదారీ వర్గం ఈ శక్తులకు మద్దతునివ్వడం జరిగితే అవి అమాంతం కేంద్ర స్థానాన్ని ఆక్రమించుకుంటాయి. గుత్త పెట్టుబడిదారీ వర్గం ఈ ఫాసిస్టు శక్తులకు కావలసినంత ధనాన్ని అందిస్తుంది. విపరీతమైన మీడియా కవరేజి ఇస్తుంది. పెట్టుబడిదారీ సంక్షోభం ఏర్పడి దాని వలన నిరుద్యోగం బాగా పెరిగిపోయి దాని పర్యవసానాలు ఆ గుత్త పెట్టుబడిదారీ వర్గ ఆధిపత్యానికే ఒక సవాలుగా మారినప్పుడు ఆ వర్గం ఫాసిస్టు శక్తులకు పూర్తి మద్దతునందిస్తుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో జీవిస్తూ ఆ వ్యవస్థలో ఏర్పడిన సంక్షోభం ఫలితంగా తీవ్ర పేదరికాన్ని అనుభవించే ప్రజానీకపు దృష్టిని మళ్ళించి సమాజంలో ఎవరో మైనారిటీ మతాలుగానో, మైనారిటీ జాతులుగానో ఉన్న ప్రజల పట్ల విద్వేషాన్ని, శతృత్వాన్ని పెంచడం అనేది ఈ ఫాసిస్టు శక్తులు చేసే పని. దీనికి తోడు ఒకసారి ఫాసిస్టు శక్తులు అధికారంలోకి రాగానే రాజ్యాధికారాన్ని ఉపయోగించి అణచివేతకు పాల్పడతాయి. అంతే కాక, మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని వారిపై ఫాసిస్టు గూండాలను ఉసిగొల్పి నానారకాలుగా అత్యాచారాలకు పాల్పడతాయి. ఈ గూండాలు కేవలం మైనారిటీలనే గాక, ఆలోచనాపరులమీద, మేథావుల మీద, రాజకీయ ప్రత్యర్థులమీద, స్వతంత్రంగా వ్యవహరించే విద్యావేత్తలమీద సైతం దాడులకు తెగబడతాయి.

ప్రభాత్ పట్నాయక్

ప్రస్తుతం భారతదేశంలో ఇదే జరుగుతోంది. ఫాసిస్టు శక్తులు అధికారం లోకి రావడంతోపాటు ఇంకో కొత్త శక్తులు కూడా ముందుకొచ్చాయి. "నూతన గుత్త పెట్టుబడిదారీ వర్గం" అనేదే ఆ కొత్త శక్తి. ఈ వర్గం ఫాసిస్టు శక్తులతో ఒక ప్రత్యేకమైన సన్నిహిత సంబంధాన్ని కలిగివుంది. డేనియల్ గ్యూరిన్ అనే ఫ్రెంచి మేథావి "ఫాసిజం, బడా పెట్టుబడిదారీ వర్గం" అనే తన గ్రంథంలో జర్మనీలో జరిగిన పరిణామాలను ఈ విధంగా వివరించాడు: జర్మనీలో కొత్తగా ఉక్కు, వస్తూత్పత్తి రంగం, ఆయుధాల తయారీ రంగాల్లో తలెత్తిన గుత్త పెట్టుబడిదారీ వర్గం 1930 దశకంలో నాజీలకు సంపూర్ణ మద్దతునందించింది. జౌళి రంగం, వినిమయ వస్తువుల తయారీ తదితర రంగాల్లో ముందునుంచీ ఉన్న గుత్త పెట్టుబడిదారులు అందించిన మద్దతుతో పోల్చితే ఈ కొత్త గుత్త పెట్టుబడిదారీవర్గం అందించిన మద్దతు చాలా ఎక్కువ. దానర్థం పాత గుత్త పెట్టుబడిదారీ వర్గం నాజీలను బలపరచలేదని మాత్రం కాదు. కొత్తగా తలెత్తిన గుత్త పెట్టుబడిదారీ వర్గం మరింత దూకుడుగా నాజీలను బలపరిచింది. అదే మాదిరిగా జపాన్ లో నిస్సాన్, మోరీ వంటి కొత్త గుత్త పెట్టుబడిదారీ సంస్థలు అక్కడి మిలిటరీ-ఫాసిస్టు ప్రభుత్వాన్ని 1930 దశకంలో బలపరిచాయి. వాళ్ళతో పోల్చితే పాత గుత్త పెట్టుబడిదారులుగా ఉన్న మిత్సుయి, మిత్సుబిషి, సుమిమోటో వంటి గుత్త సంస్థలు అంత ఉధృతంగా బలపరచలేదు. దానర్థం ఈ పాత గుత్త సంస్థలు అక్కడి ప్రభుత్వాన్ని బలపరచలేదని కాదు. బలపరిచే ఉధృతిలోనే తేడా ఉంది. జపాన్ లోని గుత్త పారిశ్రామిక సంస్థలు అక్కడి మిలిటరీ-ఫాసిస్టు ప్రభుత్వాన్ని బలపరిచాయి గనుకనే రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ ఓడిపోయిన అనంతరం అక్కడ జనరల్ డగ్లస్ మెకార్థర్ ఆధ్వర్యంలో అమెరికన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వం అంతవరకూ అక్కడున్న గుత్త పారిశ్రామిక సంస్థలను అన్నింటినీ మూసేసింది (ఐతే అలా మూతబడ్డ సంస్థలన్నీ వేరే రూపాల్లో తిరిగి రంగం మీదకొచ్చాయి అన్నది వేరే విషయం). జపాన్‌లో కూడా కొత్తగా ఏర్పడ్డ గుత్త సంస్థలు అక్కడి మిలిటరీ-ఫాసిస్టు ప్రభుత్వానికి తిరుగులేని, పూర్తి మద్దతునందించాయి.

ఇప్పుడు మన దేశంలో కూడా ఇదే ధోరణి కనిపిస్తోంది. కొత్త గుత్త పెట్టుబడిదారీ సంస్థలైన అదానీ, అంబానీలు మోడీ ప్రభుత్వానికి మద్దతును అందించడంలో బాగా చురుకుగా వ్యవహరిస్తున్నారు. దానికి ఫలితంగా ఈ సంస్థలు పొందుతున్న ప్రయోజనాలు కూడా ఇబ్బడిముబ్బడిగా ఉన్నాయి. వీటితో పోల్చితే ఎప్పటి నుండో గుత్త సంస్థలుగా ఉన్నవి ఈ విషయంలో వెనకబడ్డాయి. దానర్థం ఆ పాత గుత్త సంస్థలు మోడీని బలపరచడానికి విముఖంగా ఉన్నట్టు కాదు. నిజానికి టాటా సంస్థల అధినేత నాగపూర్ లోని ఆరెస్సెస్ కేంద్ర కార్యాలయానికి వెళ్ళి తమ మద్దతు ప్రకటించడం ఆ సంస్థ హిందూత్వ ప్రభుత్వానికి ఎంత సన్నిహితంగా ఉందో సూచిస్తుంది.

గుత్త పెట్టుబడిదారీ వర్గంతో, అందునా కొత్తగా తలెత్తిన గుత్త పెట్టుబడిదారీ శక్తులతో మోడీ ప్రభుత్వం అత్యంత సాన్నిహిత్యాన్ని కలిగివుండడాన్ని తరుచూ 'ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం' (క్రోనీ క్యాపిటలిజం) అని వర్ణిస్తున్నారు. ఫాసిస్టు శక్తులకు, గుత్త పెట్టుబడిదారీ వర్గానికి, అందునా కొత్త గుత్త పెట్టుబడిదారులకు మధ్య నెలకొన్న సాన్నిహిత్యాన్ని ఇది సూచిస్తుంది. కాని ఈ బంధం తాలూకు నిర్దిష్ట ప్రత్యేక లక్షణాన్ని అది సూచించడం లేదు. కార్పొరేట్-హిందూత్వ కూటమి అని ఆ బంధం ప్రత్యేక లక్షణాన్ని గురించి చెప్పవచ్చు. ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం అనేది అన్ని తరహాల ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థలకూ వర్తించే వర్ణన. ఐతే, ఫాసిస్టు శక్తులు ఆధిపత్యంలోకి వచ్చిన ప్రత్యేక పరిస్థితుల నిర్దిష్ట స్వభావాన్ని అది సూచించదు.

ఒక అర్థంలో చెప్పుకుంటే, పెట్టుబడిదారీ విధానం యావత్తూ ఆశ్రిత పెట్టుబడిదారీ విధానమే. పెట్టుబడిదారీ వ్యవస్థలో అందరూ "నిబంధనలకు లోబడి" నడుచుకోవాలి. కాని ఆ నిబంధనల చట్రం లోపలే కొందరు ఆశ్రితులకు ప్రత్యేక ప్రయోజనాలు సమకూర్చవచ్చు. ఉదాహరణకు: ఒకానొక కాంట్రాక్టును సంపాదించాలంటే దరఖాస్తు చేసుకున్న వారందరూ కనీసమైన అర్హతను కలిగివుండాలి. ఆ విధంగా అవసరమైన అర్హతలను కలిగివున్న వారందరిలోనూ "సరైన పరిచయాలు" ఉన్నవారికి మాత్రమే ఆ కాంట్రాక్టు దొరుకుతుంది. అక్కడ ఉన్న నియమ నిబంధనల చట్రానికి లోబడే కొందరి పట్ల ప్రత్యేక పక్షపాతాన్ని ప్రదర్శించడం జరుగుతుంది.

ఇక గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థలోనైతే రాజ్యానికి, గుత్త పెట్టుబడిదారులకూ మధ్య ఉండే సంబంధం మరింత సన్నిహితంగా తయారౌతుంది. ద్రవ్య పెట్టుబడిపై రుడాల్ఫ్ హిల్ఫెర్డింగ్ (జర్మనీ) రాసిన ఉద్గ్రంథంలో బ్యాంకులకు, పారిశ్రామిక పెట్టుబడికి మధ్య "వ్యక్తిగత సంపర్కం" జరిగి, దాని ప్రాతిపదికన "ద్రవ్య గుత్తాధిపత్య సంస్థలు" ఏర్పడతాయని ఆయన సూచించాడు. అదే మాదిరిగా, ఈ "ద్రవ్య గుత్తాధిపత్య సంస్థలకు", ప్రభుత్వానికి నడుమ "వ్యక్తిగత సంపర్కం" ఉంటుందని కూడా ఆయన సూచించాడు. బహుళజాతి కంపెనీలలో ముఖ్య అధికారులుగా పని చేసినవారు ప్రభుత్వ పదవులలో ముఖ్య స్థానాలను చేపడతారు, అదే మాదిరిగా ప్రభుత్వంలో ముఖ్య పదవులు నిర్వహించినవారు బహుళజాతి కంపెనీలలో ముఖ్య అధికారులుగా నియమించబడతారు. ఈ క్రమంలో ప్రభుత్వ విధానాలు గుత్త పెట్టుబడిదారుల ప్రయోజనాలను సంరక్షించే విధంగా మలచబడతాయి. ఈ విధంగా గుత్త పెట్టుబడిదారులకు ఎంత అనుకూలంగా మారిపోతున్నా, ఈ వ్యవహారం అంతా కొన్ని "నియమ నిబంధనల" చట్రం లోపలే జరుగుతూ వుంటుంది.

గ్వాటెమాలాలో అధినేతగా ఉండిన జాకొబో ఆర్బెంజ్ ప్రవేశపెట్టిన భూసంస్కరణలు అమెరికాకు చెందిన యునైటెడ్ ఫ్రూట్స్ కంపెనీ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పరిణమించాయి. అప్పుడు సిఐఎ కుట్ర పన్ని ఆ ప్రభుత్వాన్ని కూలదోసింది. అదే విధంగా ఇరాన్‌లో మొస్సాద్ ప్రధానిగా ఉన్న కాలంలో చమురు పరిశ్రమను జాతీయం చేశాడు. దాని ఫలితంగా బ్రిటిష్ యాజమాన్యంలో ఉన్న చమురు కంపెనీ తన ఆధిపత్యాన్ని కోల్పోయింది. అప్పుడు బ్రిటిష్, అమెరికన్ గూఢచారి సంస్థలు రెండూ కలిసి కుట్ర పన్ని మొస్సాద్ ప్రభుత్వాన్ని కూలదోశాయి. ఐతే ఈ అన్ని సందర్భాలలోనూ ఆ గూఢచారి సంస్థలు కొన్ని గుత్త పెట్టుబడిదారీ సంస్థల ప్రయోజనాల కోసం కుట్రలు చేశాయి తప్ప అక్కడి ప్రభుత్వాల నియమ నిబంధనలను ఎన్నడూ తిరస్కరించలేదు. నిజానికి ఈ రోజు వరకూ బ్రిటిష్ ప్రభుత్వం ఇరాన్ లో మొస్సాద్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి జరిగిన కుట్రలో తమ ప్రభుత్వానికి భాగస్వామ్యం ఉన్నట్టు ఒప్పుకోనేలేదు.

ఐతే ఫాసిస్టు శక్తులు రాజ్యాధికారాన్ని చేపట్టాక అంతా మారిపోయింది. ఒక మౌలికమైన మార్పే జరిగింది. "నియమ నిబంధనలు" అనే వాటినే తోసిరాజనే కొత్త పద్ధతి వచ్చింది. ఇది మన దేశంలో స్పష్టంగా కనిపిస్తుంది. రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందంలో మన ప్రధాని అప్పుడే కొత్త గా అనిల్ అంబానీ స్థాపించిన సంస్థను రాఫెల్ యుద్ధ విమానాల స్థానిక తయారీదారుడిగా గుర్తించాలని ఫ్రెంచి ప్రభుత్వాన్ని కోరాడు. ఇక్కడ గ్లోబల్ టెండర్లు పిలవాలన్న నిబంధన గాలికి పోయింది. కనీసార్హతలు ఈ స్థానిక తయారీదారుడికి ఉండాలన్న నిబంధన కూడా అంతే. అప్పటికే విమానాల ఉత్పత్తిలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థను సైతం పక్కన పెట్టేశారు. ఎందుకిలా చేశారన్న ప్రశ్నకు ఇప్పటికీ సమాధానం లేదు.

అదే విధంగా అదానీ గ్రూపు "నియమ నిబంధనలను" ఉల్లంఘించిందన్న హిండెన్‌బర్గ్ నివేదిక వెలువడిన తర్వాత కూడా అదానీ సంస్థల వ్యవహారం మీద ఎటువంటి విచారణా లేదు. కొన్ని పారిశ్రామిక సంస్థలను "ఎంపిక" చేసి, ఇతర దేశాలలోని సంస్థలతో జరిగే పోటీలో ఈ ఎంపిక కాబడిన సంస్థలే గెలుపొందేలా బిజెపి ప్రభుత్వం పథక రచన చేస్తోందని కొన్ని కథనాలు వెలువడ్డాయి. గుత్త పెట్టుబడితో, అందునా, మరీ ముఖ్యంగా కొత్త గుత్త పెట్టుబడితో మోడీ ప్రభుత్వం ఎంత సన్నిహితంగా జత కట్టిందో ఇవి సూచిస్తున్నాయి. ఇటువంటి "గెలుపు గుర్రాలను" ఎంపిక చేయడంలో ఎటువంటి నియమ నిబంధనలూ ఉండవు అన్నది స్పష్టం. ఈ ప్రభుత్వం హిందూత్వ శక్తులతో జతకట్టిన కొన్ని గుత్త పెట్టుబడిదారీ సంస్థల వ్యాపార సామ్రాజ్యాల విస్తరణకు తోడ్పడుతుంది.

దీనికి బదులుగా, ఈ కొత్త గుత్త పెట్టుబడిదారీ సంస్థలు ఈ హిందూత్వ ప్రభుత్వానికి మీడియా నుండి పూర్తి మద్దతు ఉండేట్టు చూస్తాయి. స్వతంత్రంగా వ్యవహరించే ఒకటో రెండో టివి చానెళ్ళను అదానీ గ్రూపు కొనుగోలు చేసేసింది. దాంతో కార్పొరేట్-హిందూత్వ కూటమికి మీడియా నుండి సంపూర్ణ మద్దతు దొరకడం ఖాయం అయిపోయింది.

ఈ మొత్తం వ్యవహారాన్ని కేవలం "ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం" అని చెప్పడమంటే జరుగుతున్నదాన్ని బాగా తక్కువ చేసి చెప్పడమే ఔతుంది. ఇది ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం అయితే, దీనికి ముందు స్వచ్ఛమైన, పక్షపాతం లేని పెట్టుబడిదారీ విధానం అమలులో ఉండేదని, దానిని అణగదొక్కి హిందూత్వ శక్తులు ప్రస్తుత విధానాన్ని అమలు చేస్తున్నాయని అర్థం వస్తుంది. స్వచ్ఛమైన పెట్టుబడిదారీ విధానం అనేది ఎక్కడా, ఎప్పుడూ లేనే లేదు. పెట్టుబడిదారీ విధానం అంటేనే ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం. గుత్త పెట్టుబడిదారీ విధానం ఉనికిలోకి వచ్చాక ప్రభుత్వానికి, ఆ గుత్త పెట్టుబడిదారీ సంస్థలకు మధ్య సాన్నిహిత్యం పెరుగుతుంది. ఐతే ఫాసిస్టు పాలన వచ్చాక ఈ సంబంధంలో గుణాత్మకమైన మార్పు వస్తుంది. ఇక్కడ ఏ నియమాలూ ఉండవు. హిందూత్వ-కార్పొరేట్ కూటమి ఏం చేస్తే అదే నియమం.

(స్వేచ్ఛానుసరణ)

చెప్పేదొకటి... చేసేదొకటి..!

కేంద్రానికి అరాచక సంఘపరివార్ మూకలకు మధ్య చెరిగిపోతున్న గీత

వ్యాఖ్య

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

సమాజంలో మతపరంగా చీలికలు తీసుకువచ్చి, తద్వారా రాజకీయ ఫలితాలు రాబట్టుకోవాలన్నదే ఆర్‌ఎస్‌ఎస్ - బిజెపి ఉద్దేశపూరిత కుట్రగా వుంది. ఎన్నికలు సమీపిస్తున్నందున, ఇటువంటి కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటున్నాయి. ప్రభుత్వ అధికారాలను ఉపయోగించి, వారు పాలనా యంత్రాంగం లోని వివిధ విభాగాలు, అధికారుల ద్వారా తమ సైద్ధాంతిక ప్రభావాన్ని విస్తరిస్తున్నారు. తమ ప్రయోజనాలకు వారిని విధేయులుగా వుండేలా చేస్తున్నారు. ప్రపంచ దేశాల ప్రజలను ఆకర్షించడానికి ప్రజాస్వామ్యంపై, సహనంపై ప్రధాని చేసే వ్యాఖ్యలు, మైనారిటీలపై జరిగే ఈ దాడులను కప్పిపుచ్చలేవు.



ఇటీవల అమెరికాలో పర్యటన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడీ, కులం, మతం, వర్గం, వయస్సు లేదా భౌగోళిక ప్రాంతాల ప్రాతిపదికన భారతదేశంలో వివక్ష లేదని చెప్పుకొచ్చారు. కానీ అవన్నీ తప్పని ఆ వెంటనే రుజువైపోయింది. ఈద్ సందర్భంగా మైనారిటీలపై వరుసగా దాడులు, అటువంటి దాడులకు పాల్పడిన వారికి బహిరంగంగా లేదా రహస్యంగా ప్రభుత్వం రక్షణ కల్పించడం చూస్తుంటే, బిజెపి ప్రభుత్వం చెప్పే మాటలకు, చేతలకు అస్సలు పొంతన లేకపోవడం కనిపిస్తోంది.

జూన్ 24న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసి 24 గంటలు కూడా గడవక ముందే, కాశ్మీర్ లోని పుల్వామా జిల్లా లోని జాదూరా గ్రామంలో గల మసీదులోకి భారత సైన్యానికి చెందిన ఒక మేజర్ నేతృత్వంలో సైనికులు ప్రవేశించారు. అక్కడున్న వారిచేత బలవంతంగా 'జై శ్రీరాం' అంటూ నినాదాలు చేయించారు. అదే గ్రామంలోని అతి పెద్ద జామియా మసీదును కూడా వారు ధ్వంసం చేశారని ఆరోపణలు వచ్చాయి. తద్వారా మత స్వేచ్ఛ హక్కును వారు అణచివేశారు. సైన్యం వంటి లౌకికవాద సంస్థ లౌకికవాద భావజాలంతో సంబంధం లేకుండా, ఇటువంటి పక్షపాత ధోరణితో వ్యవహరించడం, రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం చూస్తుంటే... ప్రస్తుత ప్రభుత్వ నేతృత్వంలో ప్రభుత్వ సంస్థల తీరుతెన్నులెలా వున్నదీ స్పష్టంగా అర్థమౌతోంది.

అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా విమర్శలు చేసిన నేపథ్యంలో మోడీని సమర్థించడంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఒకవైపు బిజీగా వున్నారు. మరోపక్క ముంబయికి 150 కిలోమీటర్ల దూరంలో జూన్ 25న గొడ్డు మాంసం తీసుకెళుతున్నాడన్న కారణంతో ఒక యువకుడిని కొట్టి చంపడం ప్రభుత్వం పాటించే సంయమన విధానాలకు ప్రత్యక్ష సాక్షిగా వుంది. ముంబయి-నాసిక్ ప్రాంతాల మధ్య కేవలం 15 రోజుల వ్యవధిలో ఇటువంటి ఘటన జరగడం ఇది రెండవసారి. రెండు కేసుల్లోనూ దాడికి గురైంది పసమందా ముస్లింలే. ఈ రెండు ఘటనలు ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి ద్వంద్వ ప్రవృత్తిని తేటతెల్లం చేస్తున్నాయి. కానీ పసమందా ముస్లింల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నది తానేనని చెప్పుకోవడానికి, చూపించుకోవడానికి ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి పోటీపడుతున్నాయి. ఈ రెండు సంఘటనల్లోనూ బాధితులు రోజువారీ కూలీలు, నిరుపేద కుటుంబాలకు చెందినవారు. వీరు మాంసం, కూరగాయలు రవాణా చేస్తూ బతుకీడుస్తారు. గో రక్షకులుగా చెప్పుకునే పది, పదిహేను మంది గూండాలు వీరిపై దాడి చేశారు. రాష్ట్రీయ బజరంగ్ దళ్ నేతృత్వంలో వీరు పనిచేస్తారు.

జంతువుల పట్ల క్రూరంగా వ్యవహరించడాన్ని నివారించే చట్టం కింద బాధితులపై మహారాష్ట్ర పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. అయితే ఇక్కడ వారు జంతువులను రవాణా చేయడంలేదన్నది వాస్తవం. ప్రభుత్వ యంత్రాంగంపైన, మత వివక్షను మరింత పెంచడంపైన సంఘ పరివార్ భావజాల ప్రభావం ఎలా వుంటుందో చెప్పడానికి మరో ఉదాహరణగా దీనిని చెప్పుకోవచ్చు. షిండే-ఫడ్నవిస్ ప్రభుత్వ హయాంలో, ఈ గోరక్షక ముఠాలు బరితెగిస్తున్నాయి. దాడులకు పాల్పడే గోరక్షకులు హంతకుల అవతారమెత్తారు. మహారాష్ట్రలో ఇలా జరగడమిదే ప్రథమం.

రెండో సంఘటన జరిగిన రెండు రోజుల తర్వాత, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పోలీసులకు హుకుం జారీ చేసే వరకూ వెళ్లారు (అసలు ఆయనకు ఇలా ఆదేశాలు చేయడానికి అధికారమే లేదు). తప్పుడు ఆరోపణలపై గోరక్షకులను వేధించవద్దని ఆయన పోలీసులకు సూచించారు. ఇది విచారకరం. గో రక్షకుల వెనుక వీరి మద్దతు ఎలా వుందన్నది ఈ సంఘటనతో స్పష్టమవుతున్నది. వారిని కాపాడడం కోసం చివరకు తమ రాజ్యాంగ పదవులను కూడా దుర్వినియోగపరుస్తున్నారు.

దేశవ్యాప్తంగా మైనారిటీలను ఇలా వేధించడం, కొట్టి చంపడం వంటి ఘటనలు జరుగుతున్న తీరు ఆందోళనకరం. మహారాష్ట్రలో ఈ సంఘటన జరిగిన కొద్ది రోజుల తర్వాత, బీహార్ లోని సరాన్ జిల్లాలో ఈద్ సందర్భంగా మరో దాడి జరిగింది. ఇక్కడ బాధితుడు 55 ఏళ్ళ వికలాంగుడైన ముస్లిం డ్రైవర్. సమీపంలోని ఫ్యాక్టరీకి జంతువుల ఎముకలను తీసుకెళుతుంటే ఆ డ్రైవర్‌ను కొట్టి చంపేశారు. మందులు తయారుచేసే ఫ్యాక్టరీలో ఉపయోగించడానికి ఈ ఎముకలను తీసుకెళుతున్నారు. ఈ ఫ్యాక్టరీ గత 50 ఏళ్ళుగా నడుస్తోంది.

ఉత్తరాఖండ్‌లో, పురోలాలో ముస్లింల దుకాణాలను లక్ష్యంగా చేసుకుని, వాటిని మూసేయించేలా ఒత్తిడి తీసుకువచ్చారు. ఆ తర్వాత, మిగిలిన ముస్లింలను కూడా వెంటాడసాగారు. ఈద్ సందర్భంగా ఒకచోట గుమికూడి, నమాజ్‌లు చేయవద్దని, చివరకు వారి ఇళ్లలో కూడా చేయకూడదని విశ్వహిందూ పరిషత్, ముస్లింలను ఆదేశించింది. ఫలితంగా, ముస్లింలందరూ పురోలా, బార్కోట్ పట్టణాలకు దూరంగా దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో గల అడవుల్లో పండగ రోజున నమాజ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

గుజరాత్ లోని ముంద్రాలో ఈద్ రోజున, ప్రైవేటు స్కూల్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేశారు. విద్యార్థులు నెత్తిపై టోపీలు ధరించి, ఈద్-అల్-అదాపై నాటకాన్ని వేస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అయింది. దాంతో ఆ స్కూలు ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకున్నారు. ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకునేలా జిల్లా విద్యాశాఖాధికారిపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ చర్యను సమర్థించుకుంటూ జిల్లా ప్రాథమిక విద్యాధికారి, ముస్లింలు ధరించే టోపీలను హిందూ విద్యార్థులను పెట్టుకోమని కోరడం హీనమైన పనని వ్యాఖ్యానించారు. సమాజంలో మత విద్వేషం ఎంతలా పాతుకుపోయిందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ. అంతకంటే ముఖ్యంగా, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వ అధికారులు సైద్ధాంతికంగా ఎంతలా భ్రష్టు పట్టిపోయారనేది మరింత స్పష్టంగా తెలియచేస్తోంది.

మత విద్వేష వ్యాప్తి కేవలం కొన్ని పరిధులకే పరిమితం కావడం లేదు. 'భారత్‌లోని పలువురు హుస్సేన్ ఒబామాల' గురించి జాగ్రత్త తీసుకోవడానికి తాము ప్రాధాన్యత ఇస్తామని అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ వంటి వారు చెబుతున్నారంటే...కేంద్ర ప్రభుత్వానికి, ఆర్‌ఎస్‌ఎస్, బజరంగ్ దళ్ వంటి మత సంస్థలకు మధ్య గల విభజన రేఖ అదృశ్యమైపోతోంది. ముస్లింలు ఎంతమాత్రమూ సమానులు కారని ఆయన స్పష్టంగా చెబుతున్నారు. వారు కేవలం రెండో తరగతి పౌరులు మాత్రమేనని పేర్కొంటున్నారు.

పైన చెప్పుకున్న ఘటనలన్నీ ఈద్ వేడుకల సందర్భంగా చోటుచేసుకున్నవే. అవేమీ యాదృచ్ఛికంగా జరిగినవి కావు. హిందూ ఉత్సవాలైనా, ముస్లిం పండగలైనా హిందూత్వ శక్తులు జరిపే దాడులు మైనారిటీలకు భీతిగొలిపే సందేశాన్ని ఇవ్వడానికి ఉద్దేశించే వుంటాయి. "మీకు జీవించడానికి ఎలాంటి హక్కులూ లేవు, మా ఆదేశాలకు అనుగుణంగానే మీరు నడవాలి. మిమ్మల్ని రక్షించేది ఏదీ లేదు." అన్నదే ఆ సందేశం సారాంశం.

సమాజంలో మతపరంగా చీలికలు తీసుకువచ్చి, తద్వారా రాజకీయ ఫలితాలు రాబట్టుకోవాలన్నదే ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి ఉద్దేశపూరిత కుట్రగా వుంది. ఎన్నికలు సమీపిస్తున్నందున, ఇటువంటి కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటున్నాయి. ప్రభుత్వ అధికారాలను ఉపయోగించి, వారు పాలనా యంత్రాంగం లోని వివిధ విభాగాలు, అధికారుల ద్వారా తమ సైద్ధాంతిక ప్రభావాన్ని విస్తరిస్తున్నారు. తమ ప్రయోజనాలకు వారిని విధేయులుగా వుండేలా చేస్తున్నారు. ప్రపంచ దేశాల ప్రజలను ఆకర్షించడానికి ప్రజాస్వామ్యంపై, సహనంపై ప్రధాని చేసే వ్యాఖ్యలు, మైనారిటీలపై జరిగే ఈ దాడులను కప్పిపుచ్చలేవు. ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని పరిరక్షించాలంటే మైనారిటీలపై జరిగే ప్రతి దాడిని తప్పనిసరిగా వ్యతిరేకించాల్సిన, ప్రతిఘటించాల్సిన అవసరముంది. ఫాసిస్టు తరహా హిందూత్వ శక్తులు పాల్పడుతున్న హింసాత్మక చర్యలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితపరచడానికి వామపక్ష, ప్రజాస్వామ్య శక్తులు నిరంతరంగా కృషి చేయాలి.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

కవిత్వం

బీడు భూమి

రుతుపవనాల ఆగమనంలో
గమ్యం తప్పిన దారులెంబడి
మేఘాలన్ని ఉరకలేస్తూ కదిలాయి
దున్నకమెరుగని మాగాణి కళ్ళాల్లో
కన్నీళ్ళై వర్షించడం మొదలెట్టాయి.

మట్టి స్పర్శకు నోచుకోని విత్తనాలు
గోనె సంచుల పొదిలో సేద తీరుతూ
అదును కోసం ఎదురు చూస్తున్నాయి
పైపై గాలికి లేచిన మేఘాలన్నీ
ఎక్కడెక్కడో వాలిపోతుంటే
ఎదురు చూపుల రైతు ఆశలన్నీ
సుడిగాలిలో తేలిపోతున్నాయి.

మొలకమ్మ తన ఒడిలో
ఎప్పుడు చిగురేసుకుంటుందా అని
బీడు భూమి ఎదురు చూపులన్నీ
కర్షకునికేసి దీనంగా చూస్తున్నాయి.

కార్తెలన్నీ కాళ్ళకు చక్రాలు కట్టుకుని
పరుగు పందేలు పెట్టుకుంటుంటే
అరకొర తేమ అంచుల్లో కొన్ని విత్తులు
మగ్గిపోతూ ఏడుస్తూ దాక్కున్నాయి.

ఎటు చూసినా
వాన మబ్బుల ముసురు
నింగిని మొత్తం కప్పేసి ఊరిస్తుంటే
బీడు నేల ఆశయాలన్నీ
ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి.

అక్కడక్కడా చిరు జల్లులు
కురిసీ కురవనట్లుగా వెక్కిరిస్తూ వెళ్తుంటే
పడిగాపులు కాసే తీరులన్నీ
విసిగిపోయి మూలకు చేరాయి.

ఇప్పుడు
బీడు భూములకింత తడి కావాలి
వర్షపు జడితో గొంతు తడపాలి
విత్తనాల మోముపై కాసింత
చిగురు సంతోషాన్ని చూడాలి.

- నరెడ్డుల రాజారెడ్డి,
సెల్: 9666016636

★

వరద బాధిత రాష్ట్రాలకు పిఎం కేర్స్ నుంచి అదనపు సాయం

- కేంద్రానికి ఖర్గే విజ్ఞప్తి

న్యూఢిల్లీ : భారీ వర్షాలు, వరద బాధిత రాష్ట్రాలకు పిఎం కేర్స్ ఫండ్ నుంచి సాధ్యమైనంత అదనపు సాయం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలు కారణంగా ఉత్తర భారతదేశంలో ఎక్కువ మంది మరణించడం బాధాకరమని అన్నారు. ఈ మేరకు ఖర్గే ట్వీట్ చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ, సహాయక బృందాలు ప్రజల్ని రక్షించే పనిలో ఉన్నాయని తెలిపారు. హిమాచల్‌ప్రదేశ్‌తో సహా ఇతర రాష్ట్రాలకు కూడా పిఎం కేర్స్ ఫండ్ నుంచి అదనపు సహాయ నిధులను అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరూ వారి ప్రాంతాల్లో బాధిత ప్రజలకు అన్ని విధాలుగా సహాయం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ సహాయక చర్యలకు సహకరించాలని అభ్యర్థించారు.

ఢిల్లీ ఆర్డినెన్స్‌పై కేంద్రానికి 'సుప్రీం' నోటీసులు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారుల బదిలీలు, నియామకాల విషయంలో కేంద్రం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ ఢిల్లీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్‌పై వైఖరిని తెలపాలని కోరుతూ.. కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను సవరించి, లెఫ్టినెంట్ గవర్నర్‌ను ప్రతివాదిగా చేర్చాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. ఐఎఎస్‌లు సహా ప్రభుత్వాధికారుల బదిలీలు, నియామకాలపై స్థానిక ప్రభుత్వానికే నియంత్రణ ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఢిల్లీ ప్రభుత్వ వాదనకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ విషయంలో లెఫ్టినెంట్ గవర్నర్‌ను తుది మధ్యవర్తిగా చేస్తూ కేంద్రం మే 19న ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం దీన్ని వ్యతిరేకిస్తోంది. ఎన్నికైన ప్రభుత్వానికి పరిపాలనపై నియంత్రణ అధికారాలను ఈ ఆర్డినెన్స్ దూరం చేస్తుందని తన పిటిషన్‌లో పేర్కొంది. ఈ క్రమంలోనే ఆర్డినెన్స్‌ను రద్దు చేయడంతోపాటు దానిపై మధ్యంతర స్టే విధించాలని పిటిషన్‌లో కోరింది.

ఇంటర్నెట్ పాక్షిక పునరుద్ధరణపై నేడు సుప్రీం విచారణ

న్యూఢిల్లీ : మణిపూర్‌లో ఇంటర్నెట్ సేవలను పాక్షికంగా పునరుద్ధరించాలంటూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరుపుతుంది. హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హింసాకాండతో అట్టుడికిపోయిన మణిపూర్‌లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేసిన విషయం తెలిసిందే. అయితే ఇంటర్నెట్ సేవలను కొన్ని ప్రాంతాలకు పరిమితం చేయాలంటూ రాష్ట్ర హైకోర్టు గత నెల 16న ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిపుణుల కమిటీ సూచన మేరకు కనెక్షన్లపై నిషేధాన్ని ఎత్తివేయాలని ఈ నెల 7న మరోసారి హైకోర్టు ఆదేశించింది. అయితే ఈ ఆదేశాలను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టులో సవాలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తితో కూడిన బెంచ్ మంగళవారం విచారణ జరుపుతుంది.

'హృదయపూర్వం' అపూర్వం

- కేరళ డివైఎఫ్ఐకి ప్రపంచ ఖ్యాతి
- ఆస్పత్రుల్లో రోగుల బంధువులకు ఆరు కోట్ల ఆహార పొట్లాల పంపిణీ
- మానవత్వానికి సంకేతమని 'ది గార్డియన్' ప్రశంస

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కేరళలో చేస్తున్న సేవలకు ప్రపంచ ఖ్యాతిని సొంతం చేసుకుంది. అక్కడి ఆస్పత్రుల్లో రోగులు, బంధువులకు డివైఎఫ్ఐ ఆహార పొట్లాలు పంపిణీ కార్యక్రమం 'హృదయపూర్వం' ప్రాజెక్టు ఆరు కోట్ల మందికి చేరువైంది. 2017లో 300 పొట్లాలతో ప్రారంభమై ఇప్పటి వరకు రాష్ట్రంలోని వివిధ ఆస్పత్రుల్లో 6,08,42,970 మందికి ఆహార పొట్లాలు పంపిణీ చేసింది. మెడికల్ కాలేజీలతో సహా వివిధ జిల్లాల్లోని 59 ఆస్పత్రుల రోగులకు, కుటుంబ సభ్యులకు (అటెండర్లు) ప్రేమ పొట్లాల (పేకడ్ ఆహార పొట్లాలు) అందజేశారు. ఇళ్లలో మహిళలు వండిన ఆహారాన్ని సేకరించి, వాటిని పేకింగ్ చేసి, ఆస్పత్రులలో రోగులు, వారి వద్ద ఉన్న కుటుంబ సభ్యులకు అందజేస్తున్నారు.

మరెవరూ చేయలేరు : గార్డియన్ ప్రశంస

డివైఎఫ్ఐ 'హృదయ పూర్వం' కార్యక్రమం దేశంలోని మరే యువజన సంఘం కూడా చేయలేనిదని జాతీయ, అంతర్జాతీయ మీడియా పేర్కొంది. బ్రిటన్‌కు చెందిన అంతర్జాతీయ పత్రిక 'ది గార్డియన్' ఈ ప్రాజెక్టును ప్రశంసిస్తూ ఒక ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఆసుపత్రి రోగులు, సందర్శకుల్లో ఆకలితో ఉన్నవారికి ఆహారం అందజేయడం 'సమానత్వాన్ని' రూపొందించడానికి సహాయపడుతుందని పేర్కొంది. 2017 నుంచి ప్రతిరోజూ 40,000 మందికి మధ్యాహ్న భోజనం అందించినట్లు గార్డియన్ తన నివేదికలో వివరించింది. ఈ కార్యక్రమం కుల, మతాలకు అతీతంగా మానవత్వానికి సంకేతమని గార్డియన్ పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, పాలియేటివ్ కేర్, బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యంతో సహా కేరళ మోడల్ లక్షణాలలో ఒకటిగా హృదయ పూర్వం ప్రాజెక్టును గార్డియన్ వివరించింది.

మరిన్ని ఆసుపత్రులకు విస్తరిస్తాం : డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి సనోజ్

డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వికె సనోజ్ మాట్లాడుతూ.. మరిన్ని ఆస్పత్రులకు ఈ కార్యక్రమాన్ని విస్తరింపజేస్తామని, రక్తదానాన్ని కూడా ప్రోత్సహిస్తామని చెప్పారు. ప్రతిరోజూ ఒక్కో ప్రాంతీయ కమిటీ ఆహార పొట్లాల పంపిణీ చేసే బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. డివైఎఫ్ఐ వలంటీర్ల కృషికి గృహిణుల సహకారం ఎంతో ఉందని ఆయన అన్నారు. వాయినాడ్, కోజికోడ్, పాలక్కాడ్‌లోని అనేక ఆస్పత్రుల్లో రోజుకు మూడు పూటలా ఆహారం అందిస్తున్నామని తెలిపారు.

ఇది రియల్ కేరళ స్టోరీ : రాష్ట్ర మంత్రి ఎంబి రాజేష్

గార్డియన్ కథనాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ డివైఎఫ్ఐ మాజీ జాతీయ అధ్యక్షులు, కేరళ స్థానిక స్వపరిపాలన, ఎక్సైజ్ శాఖల మంత్రి ఎంబి రాజేష్ 'ఫేక్ కేరళ స్టోరీని ప్రచారం చేసేవారు తెలుసుకోవాలి, ఇది రియల్ కేరళ స్టోరీ' అని పేర్కొన్నారు. విశ్వసనీయతకు మారుపేరైన ది గార్డియన్ ఆసుపత్రిలో రోగులకు, అటెండర్లకు ఆహార పొట్లాలు అందించే కార్యక్రమం 'హృదయపూర్వం' పై ప్రచురించిన కథనం డివైఎఫ్ఐకి అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిపెట్టిందని అన్నారు. ఈ కథనం డివైఎఫ్ఐకి గర్వకారణమని తెలిపారు. లండన్ నుండి ప్రచురితమైన గార్డియన్, కేరళలోని మీడియా చూడడానికి, అభినందించడానికి ఎప్పుడూ సిద్ధంగా లేని గొప్ప కార్యక్రమాన్ని ప్రపంచం ముందుంచిందని పేర్కొన్నారు. ఇంతటి సాహసోపేతమైన కృషి చేసిన డివైఎఫ్ఐ కార్యకర్తలందరికీ అభినందనలు తెలిపారు.

IN THE COURT OF HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM XXV ADDL. CHIEF JUDGE CITI CIVIL COURT AT:HYDERABAD.
O.P.NO.**1073** OF **2022**

BETWEEN:
Shaik Jani ...Petitioner
AND
Mohammad Shahid and Others. ...Respondents.

To,
1.Tanneru Kanaka Lakshmanarao, S/o.Durgarao,Occ:Driver of Auto Bearing No.AP 16-TG-2805,R/o. Vaddera,H.B.Colony, LIG 2/9, Bhavani puram,Vijayawada,Krishna Dist. ...R3

Please take Notice that the above OP is filed against you and others for grant of Compensation the Hon'ble court posted above case on **8-8-2023.** at **10.30** am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
MAMIDI SRINIVAS,
Advocate
Flat No.203, R.K.Residency, Medipally,Uppal, Hyderabad.

పోరాటాలకు సిద్ధం కావాలి

- ఎఐఎఫ్ఎడబ్ల్యుహెచ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.సింధు
- భారీ వర్షంలోనూ దేశవ్యాప్తంగా అంగన్‌వాడీల "బ్లాక్ డే" సక్సెస్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఎఐఎఫ్ఎడబ్ల్యుహెచ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.సింధు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (ఎఐఎఫ్ఎడబ్ల్యుహెచ్) ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా సోమవారం "బ్లాక్ డే" జరిగింది. వేలాదిమంది అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు దేశంలోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా భారీ ఎత్తున్న పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, అస్సాం, బీహార్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్ము కాశ్మీర్, జార్ఖండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, పాండిచ్చేరి, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్‌లో భారీఎత్తున ఆందోళనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఆర్.సింధు మాట్లాడుతూ ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి నిరసనగా డిమాండ్ల దినోత్సవాన్ని బ్లాక్‌డేగా పాటించాలని నిర్ణయించామని తెలిపారు.

2018 నుంచి ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల వేతనాన్ని మోడీ ప్రభుత్వం పెంచలేదని విమర్శించారు. మొబైల్లు, డేటా ప్యాక్, ప్రాంతీయ భాషా మొబైల్ యాప్‌ను అందించకుండా, ప్రభుత్వం "పోషణ్ ట్రాకర్ యాప్"ను బలవంతంగా అమలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు లేని లబ్ధిదారులను తొలగించాలని కార్మికులను నిర్దేశిస్తుందని, డిజిటలైజేషన్ పేరుతో కార్మికులను వేధిస్తున్నారన్నారని విమర్శించారు. "బ్లాక్ డే" పిలుపు అన్ని రాష్ట్రాల్లో విజయవంతమైందని, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు రోజుకు గంట మాత్రమే పనిచేస్తున్నారని కేంద్ర మహిళా శిశు సంక్షేమ మంత్రి స్మృతి ఇరానీ చేసిన ప్రకటనతో కార్మికుల ఆగ్రహం రెట్టింపైందని చెప్పారు. దేశవ్యాప్తంగా పోరాటాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలకు ఎఐఎఫ్ఎడబ్ల్యుహెచ్ అభినందనలు తెలియజేస్తుందని పేర్కొన్నారు.

ఉమ్మడి పౌరస్మృతి ఆమోదించం

- భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంప్రదాయం...
- ప్రజల మధ్య విభజన తెచ్చే చర్యలకు బిజెపి పాల్పడుతోంది : తెలంగాణ సిఎం కెసిఆర్

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తోన్న ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి)ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. దేశాభివృద్ధిని విస్మరించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చు పెడుతోందని, ఈ చర్యలను సంపూర్ణంగా ఖండిస్తున్నామని అన్నారు. యుసిసి పేరుతో మరోసారి దేశ ప్రజలను విభజించేందుకు కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంప్రదాయమని, యుసిసి దేశంలోని మెజారిటీ హిందువులనూ అయోమయంలోకి నెడుతుందని, ప్రజల అస్థిత్వం, తరతరాల సంప్రదాయ సాంస్కృతిక ఆచార వ్యవహారాలు తుడిచిపెట్టుకుపోతా యని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు ఖాలీద్ సైఫుల్లా రెహ్మానీ ఆధ్వర్యంలో బోర్డు కార్యవర్గం హైదరబాద్‌లోని ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుతో సమావేశమైంది. ఎఐఎంఐఎం అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు అసదుద్దీన్ ఒవైసి, మంత్రులు మహమూద్ అలీ, కె.తారక రామారావు, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటొన్న యుసిసి నిర్ణయం దురుద్దేశంతో కూడుకున్నదని అన్నారు. విభజన రాజకీయాలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో తమ పార్టీ ఎంపిలు దీన్ని వ్యతిరేకిస్తారని స్పష్టం చేశారు. ఇందుకోసం భావ సారూప్యత కలిగిన పార్టీలను కలుపుకుపోతామని తెలిపారు. ఇందుకనుగుణంగా పార్లమెంటు ఉభయ సభల్లో చేపట్టే కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ నేతలు కె.కేశవరావు, నామా నాగేశ్వరరావులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కార్యవర్గం ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
వ్యవసాయ మార్కెటింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

నం. 04/ఇ.ప్రొ/ఇ.ఇ(వ్య.మా)/2023-24/ తేది: 06.07.2023

గుంటూరు డివిజన్ పరిధిలోని ప్రకాశం జిల్లా పరిధి నందు సుమారు రూ.81,19,875/- విలువ గల వివిధ పనుల కొరకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు డాక్యుమెంట్లు ఇ-మార్కెట్ లో 24.07.2023, మ.12 గం. వరకు లభిస్తాయి. ఇతర వివరాలను **www.tender.apeprocurement.gov.in** లో చూడగలరు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (వ్య.మా), గుంటూరు
DIPRNo:10117/CL/ADVT/1/1/2021-22

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
మంగళగిరి బ్రాంచి, రిజిష్టర్డ్ కార్యాలయం: 29/1, సర్. ఎమ్ ఎన్ కృష్ణా రావు రోడ్డు, లాల్‌బాగ్ వెస్ట్, బసవనగుడి, బెంగుళూరు-560004. CIN: L85110KA1987PLC008699.
ఇ-మెయిల్: mangalagiri@canfinhomes.com. వెబ్‌సైట్: www.canfinhomes.com
ఫోన్: 7625079244, ల్యాండ్‌లైన్ 08645-234589

డిమాండ్ నోటీస్

ది సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ యొక్క సెక్షన్ 13(2) క్రింద మరియు ఎన్‌ఫోర్స్‌మెంటు ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002

దరఖాస్తుదారు : శ్రీ ఆదిమూలం మాధవరావు, ఇంటి నెం.16-1-108, మాజేటి నాగేశ్వర రావు వీధి, సాలిపేట, షరఫ్ బజార్, గుంటూరు (జిల్లా) - 522201.

సహ-దరఖాస్తుదారు : శ్రీమతి ఆదిమూలం రాణి పద్మావతి, ఇంటి నెం.16-1-108, మాజేటి నాగేశ్వర రావు వీధి, సాలిపేట, షరఫ్ బజార్, గుంటూరు (జిల్లా) - 522201.

మీరు మరియు ఋణగ్రహీతలు కలిసి మా బ్రాంచి నుండి గృహ రుణములు వినియోగించుకున్నారు. సదరు రుణమునకు హామీగా మీకు చెందిన ఈ దిగువ ఆస్తి(లు) మాకు తనఖా ఉంచినారు. కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారికి **రూ.17,35,640/- (అక్షరాల పదిహేడు లక్షల ముప్పై ఐదు వేల ఆరు వందల నలభై రూపాయలు మాత్రమే)** బకాయి పడి ఉన్నారు మరియు **తేది.01.07.2023 నుండి 03.07.2023** వరకు వడ్డీతో మరియు ఒప్పంద రేటు ప్రకారం భవిష్య వడ్డీతో సహా కలిపి చెల్లించవలెను.

తనఖా ఉంచబడిన షెడ్యూల్ ఆస్తి వివరములు

గుంటూరు జిల్లా, పెదకుర్రపాడు మండలం, జలల్‌పురం గ్రామం వద్ద గల వార్డు నెం.1, డి.నెం.61-బి, నివాసయోగ్యమైన ఇంటి నెం.1-184. **హద్దులు : తూర్పు** : బజార్ 33 అ॥ల రోడ్డు, **దక్షిణం** : సర్కార్ రోడ్డు, **పడమర** : ముక్కాల గోపి రెడ్డి గారికి చెందిన భూమి, **ఉత్తరం** : పువ్వాడ రామారావు గారికి చెందిన స్థలం.

రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.2951/2017, రిజిష్టర్డ్ 1వ MODTD నెం.202/2018, రిజిష్టర్డ్ 2వ MODTD నెం.762/2018, రిజిష్టర్డ్ 3వ MODTD నెం.23/2019.

సర్ఫేసి చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా ఋణగ్రహీతలకు పంపబడినది. సదరు నోటీసు మీచే స్వీకరింపబడక మాకు తిరిగి వచ్చినది. కావున సదరు పై చట్టం నందు నిబంధనల ప్రకారం ఈ చెప్పబడిన ఋణగ్రహీత(లు) యొక్క చివరగా తెలిసిన చిరునామాల ఆవరణలకు ఈ నోటీసులు అతికించుటకు ఈ దిగువ సంతకందారునిచే తగు ఆదేశములు జారీ చేయటమైనది. అందువలన ఈ పత్రికా ప్రచురణ చేయవలసి వచ్చినది. రుణము మంజూరు చేయు నియమములు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ రుణఖాతా **తేది.29.06.2023** నాడు నిరర్థక ఆస్తిగా ఎన్.హెచ్.బి వారి మార్గనిర్దేశ్యముల ప్రకారం వర్గీకరించబడినది. కావున పైన చెప్పిన బకాయి మొత్తములను మరియు **డిమాండ్ నోటీసు తేది.03.07.2023** నాటి నుండి వడ్డీతో కలిపి 60 దినములలో తిరిగి చెల్లింపు చేయవలసినదిగా మిమ్ములను కోరడమైనది. అట్లు మీరు విఫలమైన ఎడల, ఈ దిగువ సంతకందారునిచే సర్ఫేసి చట్టం క్రింద పైన చెప్పిన హామీ ఆస్తి పై తగు చర్యలు తీసికొనుట ఆవశ్యకమగును. తదుపరి పై సదరు చట్టం యొక్క సెక్షన్ 13 నందలి సబ్-సెక్షన్ (8) తో గల ప్రొవిజన్స్ ప్రకారం ఋణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఎసెట్స్ విమోచన కొరకు లభించు కాలపరిమితిని పరిశీలించవలసినదిగా కోరడమైనది.

తేది : 10.07.2023 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : మంగళగిరి **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

దాడి వెనుక రాజకీయ కుట్ర

- ప్రభుత్వంలో ఉన్నవారే దాడి చేశారు
- భీం ఆర్మీ చీఫ్ చంద్ర శేఖర్ ఆజాద్

న్యూఢిల్లీ : తనపై దాడి వెనక రాజకీయ కుట్ర ఉందని భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ విమర్శించారు. ప్రభుత్వంలో ఉన్నవారే తనపై దాడిలో భాగమయ్యారని అన్నారు. గతనెలలో ఉత్తర ప్రదేశ్‌లో తన కాన్వాయ్‌పై దుండగులు జరిపిన కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన చంద్రశేఖర్ ఆజాద్ ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న విషయం విదితమే. ఆయన తాజాగా మీడియాతో మాట్లాడుతూ భీమ్ ఆర్మీ, ఆజాద్ సమాజ్ పార్టీ మార్గనిర్దేశనం చేస్తున్న ఆలోచనలు బిజెపి - ఆర్‌ఎస్‌ఎస్‌లను భయాందోళనలోకి నెట్టాయని అన్నారు. తనకు భద్రత ఉండగానే ఈ దాడి జరిగిందని, ఎవరినైనా ఆపలేమన్న ఆలోచన వచ్చినపుడు వారిని చంపటమనేదే ఏకైక మార్గంగా బిజెపి భావిస్తోందని ఆరోపించారు. గతనెలలో చంద్రశేఖర్‌పై జరిగిన దాడికి సంబంధించి హర్యానా స్పెషల్ టాస్క్ ఫోర్స్, యుపి పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో నలుగురు నిందితులు అరెస్టయిన విషయం విదితమే.

సద్భావన ట్రస్టు ఎఫ్‌సిఆర్ఎ లైసెన్సు రద్దు

న్యూఢిల్లీ : సద్భావన ట్రస్టుకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రిజిస్ట్రేషన్ యాక్ట్ (ఎఫ్‌సిఆర్ఎ) లైసెన్సును కేంద్రం రద్దు చేసింది. ఇది ఢిల్లీ కేంద్రంగా పని చేసే ఒక లాభాపేక్ష లేని సంస్థ (ఎన్జీవో). ఇది దళిత, ముస్లిం మహిళల కోసం పని చేస్తుంది. అయితే, కేంద్రం ఎఫ్‌సీఆర్ఏ లైసెన్సును రద్దు చేయటంతో ఈ ఎన్జీఓకు పెద్ద దెబ్బ పడినట్టయింది. దీంతో ఆ ట్రస్టు విదేశీ నిధులను పొందటానికి అవకాశం ఉండదు. ఎస్బీఐలో ఎఫ్‌సీఆర్ఏ బ్యాంకు ఖాతాను తెరవటంలో విఫలమైనందునే ట్రస్టు ఎఫ్‌సీఆర్ఏ లైసెన్సును రద్దు చేసినట్టుగా వెల్లడించటం గమనార్హం. అయితే, దళిత, ముస్లిం మహిళల హక్కుల కోసం పని చేసే ఈ ఎన్జీవోకు సంబంధించిన ఎఫ్‌సీఆర్ఏ లైసెన్సును రద్దు చేయటం పట్ల సామాజిక, హక్కుల కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకొనే కేంద్రంలోని మోడీ సర్కారు ఇలాంటి చర్యలకు దిగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎన్ఐ శిశు సంగోపన్ గృహ, ప్రోగ్రామ్ ఫర్ సోషల్ యాక్షన్ (పిఎస్ఎ) అనే రెండు ఎన్జీవోల లైసెన్సులను ఇటీవలనే కేంద్రం రద్దు చేసిన విషయం విదితమే.

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Home Finance
రిజిష్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబాయి-400051.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్స్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబాయి-400059
శాఖ కార్యాలయం: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/లోను ఎకౌంట్ నం.	ఆస్థి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	బొరుగడ్డ విజయకుమార్ (రుణగ్రహీత), నలిగల అనూష (సహ-రుణగ్రహీత) **LHGTR00001479705.**	డో.నం.1019 క్రిస్టియన్ పేట గుంటూరు గ్రామం పాత గుంటూరు-522001 (రెఫ్.లోన్ నం. LHGTR00001479705) హద్దులు: తూర్పు: బొలమాల పెద ఆస్తి, పడమర: 20 అ.లు. వెడల్పు రోడ్డు, ఉత్తరం: బొలమల దాసు ఆస్తి, దక్షిణం: 6 అ.లు. వెడల్పు గల్లి బజార్/ స్వాధీనతా తేది: 06-జులై-2023.	13-04-2023 Rs. 26,96,316/-	గుంటూరు-బి
2.	బొరుగడ్డ విజయకుమార్ (రుణగ్రహీత), నలిగల అనూష (సహ-రుణగ్రహీత) **LHGTR00001480072**	డో.నం.1019 క్రిస్టియన్ పేట గుంటూరు గ్రామం పాత గుంటూరు-522001 (రెఫ్.లోన్ నం. LHGTR00001480072) హద్దులు: తూర్పు: బొలమాల పెద యొక్క ఆస్తి, పడమర: 20 అ.లు. వెడల్పు రోడ్డు, ఉత్తరం: బొలమల దాసు ఆస్తి, దక్షిణం: 6 అ.లు. వెడల్పు గల్లి బజార్/ స్వాధీనతా తేది: 06-జులై-2023.	13-04-2023 Rs. 1,10,742/-	గుంటూరు-బి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది: 11 జులై, 2023 **అధీకృత అధికారి**
ప్రదేశం: గుంటూరు **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

మేం భారతీయులం కాదా?

- మణిపూరీల కన్నీరు
- శరణార్థి శిబిరాలు, అల్లర్ల ప్రాంతాలను సందర్శించిన ఎంపిలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

'మేం ఈ దేశంలో భాగం కాదా? 67 రోజులుగా భయంతో వణికిపోతున్నాం. పాలకులు విభజన రాజకీయాలకు పాల్పడుతున్నారు' అంటూ మణిపూర్ వాసులు కన్నీరుమున్నీరవుతున్నారు. సిపిఎం ఎంపిలు జాన్ బ్రిట్టాస్, బికాష్ రంజన్ భట్టాచార్య, సిపిఐ ఎంపిలు బినోయ్ విశ్వం, పి సంతోష్ కుమార్, కె సుబ్బరాయన్‌తో కూడిన వామపక్ష ఎంపిల బృందం మణిపూర్‌లో దాడులు జరిగిన ప్రాంతాలను, శరణార్థి శిబిరాలను సందర్శించింది. ఈ నెల 6 నుంచి మూడు రోజులపాటు శరణార్థి శిబిరాలు, లోయ, కొండ ప్రాంతాల్లోని వివిధ ప్రాంతాలను సందర్శించారు. ప్రజలను, రాజకీయ నేతలను, మత పెద్దలను, గవర్నరును బృందం కలుసుకుని చర్చలు జరిపింది. ఎంపిల బృందం ఎదుట శిబిరాల్లో ఉన్న శరణార్థులు కన్నీరు మున్నీరయ్యారు. మేము ఈ దేశంలో భాగంకాదా? అని ఆవేదన వ్యక్తం చేశారు. పసిపిల్లలు, స్కూళ్లు, కాలేజీలకు వెళ్లాల్సిన విద్యార్థులు శరణార్థి శిబిరాల్లో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇంఫాల్‌లోని మెయితీ శరణార్థి శిబిరాన్ని, చురచంద్‌పూర్‌లో కుకీ శరణార్థి శిబిరాలను ఎంపిలు సందర్శించారు.

రెండు పూటల భోజనంతో శరణార్థులు

ఇంఫాల్‌కు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖుద్రక్‌పం అనే చిన్న పట్టణంలోని నవోరం బీరాదేవి కళాశాలలో మైతీల కోసం ఏర్పాటు చేసిన శరణార్థి శిబిరాల్లో ఒకటి. ఆ శిబిరంలో దయనీయ దృశ్యాలు కనిపించాయని ఎంపి జాన్ బ్రిట్టాస్ తెలిపారు. కళాశాల ఆడిటోరియం తాత్కాలిక శిబిరంలా పనిచేస్తుంది. గడ్డి పైకప్పు ఉన్న హాలులో సౌకర్యాలు అంతంత మాత్రమే. రెండు నెలలకుపైగా శిబిరంలో ఉన్న 300 మందిలో 90 ఏళ్ల వృద్ధుల నుంచి చిన్నారులు వరకు అన్ని వయసుల వారూ ఉన్నారు. మణిపూర్‌కు వెళ్లే అనేక ప్రధాన రహదారులు కుకీ, మెయితీల ఘర్షణలతో మూసుకుపోవడంతో రాష్ట్రం తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంటోంది. శిబిరంలో నాటక కర్త తమిన్ లీమా మాట్లాడుతూ.. 'అన్ని శిబిరాల్లో రెండు పూటలే భోజనం. ఎక్కువగా బియ్యం, నూడిల్స్. కూరగాయల వంటకాలు చాలా అరుదు. పిల్లలకు కూడా పాలు, గుడ్లు దొరకడం లేదు. సుమారు 300 మందికి క్యాంపులో ఎనిమిది టాయిలెట్లు. వర్షాకాలం వచ్చిన తర్వాత నీటి సమస్య తీరింది. దోమల బెడద తీవ్రంగా ఉండడంతో రాత్రుళ్లు నిద్ర ఉండటం లేదు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా దోమ తెరలు ఇవ్వలేదు. ఏ క్షణంలోనైనా అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది' అని పేర్కొన్నారు.

ఇకావు గ్రామానికి చెందిన రైతు మహిళ పుల్సిబా మాట్లాడుతూ.. మే 3, 4, 5 తేదీల్లో రాత్రి సమయంలో వందలాది మంది మూకలు గ్రామాన్ని చుట్టుముట్టి ఇళ్లకు నిప్పు పెట్టారని పేర్కొన్నారు. ఆమె కుటుంబం కొన్ని నెలల వయసున్న తమ పసిపాపతో ఖుద్రక్‌పామ్‌లో ఆశ్రయం పొందారు. అల్లర్లను ముగించి శాంతిని నెలకొల్పాలని మెయితీ శరణార్థులు వామపక్ష ఎంపిలను కోరారు.

గవర్నర్‌తో చర్చించిన ఎంపిలు

గవర్నరు అనుసూయ ఉయికేను ఎంపిల బృందం కలిసి చర్చించింది. తాము గుర్తించిన అంశాలను ఆమెకు తెలిపారు. దీనికి స్పందించిన గవర్నరు తాను ప్రధాన మంత్రి కార్యాలయం, రాష్ట్రపతి, కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, రక్షణశాఖ వంటి వాటికి రోజువారి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికలు పంపిస్తున్నానని చెప్పారు. ఈ సంఘటనల పట్ల తాను విస్తుపోయానని, తన జీవితంలో అలాంటి పరిస్థితి ఎప్పుడూ ఎదురుకాలేదని ఆమె చెప్పారు.

క్రైస్తవులను వేటాడారు : బిషప్ లుమినో

మణిపూర్‌లో ప్రణాళికాబద్ధంగా క్రైస్తవ వేట సాగించారని ఇంఫాల్ ఆర్చ్ బిషప్ డొమినిక్ లుమినో వామపక్ష ఎంపిలతో చెప్పారు. మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లోని కాంచీపురం, సంకైపూర్‌లో దుండగులు తగులబెట్టిన చర్చిలు క్రైస్తవ సమాజంపై ద్వేషానికి, శత్రుత్వానికి ప్రత్యక్ష నిదర్శనమని మణిపూర్‌లో పర్యటించిన వామపక్ష ఎంపిలు అన్నారు. దశాబ్దాల నాటి క్యాథలిక్ చర్చిలకు నిప్పుపెట్టారు. మెయితీస్ పూజించే చర్చిలను కూడా ధ్వంసం చేశారని తెలిపారు. దాడి చేసిన వారికి బిజెపి ప్రభుత్వం రక్షణ కల్పించిందన్నారు. మణిపూర్‌లో రెండు పురాతన ఆలయాలను తగులబెట్టిన వారిని కూడా పోలీసులు అడ్డుకోలేదు. హింస చెలరేగి 67 రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ దాడుల వెనుక సంఘ్ పరివార్ హస్తం ఉందని వామపక్ష ఎంపిలు విమర్శించారు. ఈ అంశాన్ని పార్లమెంటు ఉభయ సభల్లో గట్టిగా లేవనెత్తుతామని బాధితులకు ఎంపిలు హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో శాంతి, సాధారణ పరిస్థితులు నెలకొల్పడంలో బీరేన్ సింగ్ ప్రభుత్వం కొనసాగడం పెద్ద అవరోధమని ఎంపిలు అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత హింసాకాండ వెనుక సంఘ్ పరివార్ జోక్యం ఉందని, ప్రధాని మౌనాన్ని బట్టి అర్థమవుతుందన్నారు. పోలీసులు, కేంద్ర బలగాలు అల్లర్లను ఆపేందుకు ప్రయత్నించడం లేదన్నారు. ప్రధాని మోడీ మౌనం వీడాలని, మణిపూర్ ప్రజల గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఇరు పక్షాలు రాజీకి సిద్ధంగా ఉండాలని, శాంతికి బాటలు వేయాలని ఎంపిలు అన్నారు.

మణిపూర్ హింసకు ప్రభుత్వమే కారణం

- నిగ్గు తేల్చిన నిజ నిర్ధారణ బృందం
- కేసు పెట్టిన ప్రభుత్వం

ఇంఫాల్ : మణిపూర్‌లో చెలరేగిన హింసాకాండకు ప్రభుత్వమే కారణమని ముగ్గురు సభ్యులతో కూడిన నిజ నిర్ధారణ బృందం నిగ్గు తేల్చింది. అయితే వాస్తవాలు బయటపెట్టిన బృందం సభ్యుల పైనే ప్రభుత్వం కేసు నమోదు చేసింది. బృందం సభ్యులు అన్నే రాజా, నిషా సిద్ధూ, దీక్షా ద్వివేదిపై ఈ నెల 8న ఇంఫాల్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. భారతీయ మహిళల జాతీయ సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ)కు చెందిన ఈ ముగ్గురు సభ్యులు గత నెల 28 నుండి ఈ నెల 1వ తేదీ వరకూ మణిపూర్‌లో పర్యటించారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూకు రాజా ప్రధాన కార్యదర్శిగా, సిద్ధూ జాతీయ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ద్వివేది ఢిల్లీకి చెందిన న్యాయవాది. రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారని, రెచ్చగొట్టేలా వ్యవహరించారని, పరువుకు నష్టం కలిగించారని ఆరోపిస్తూ ఐపీసీలోని వేర్వేరు సెక్షన్ల కింద ముగ్గురిపై కేసు నమోదు చేశారు. విచారణలో తమ దృష్టికి వచ్చిన వాస్తవాలను వీరు విలేకరుల సమావేశంలో వివరించారు. దీనిపై లిబెన్ సింగ్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మణిపూర్ ఘర్షణలు మతపరమైనవి కావని, అవి రెండు జాతుల మధ్య జరిగినవి కూడా కావని బృందం సభ్యులు తెలిపారు. అవి భూమి, వనరులు, ఉగ్రవాదులు, మతోన్మాదులకు సంబంధించినవని చెప్పారు. ప్రభుత్వం తన కార్పొరేట్ అనుకూల అజెండాను అమలు చేసేందుకు రూపొందించుకున్న వ్యూహాలలో భాగంగానే హింస చెలరేగిందని విమర్శించారు. కాగా తమకు ఇంకా ఎఫ్ఐఆర్ ప్రతి అందలేదని, అందిన తర్వాతే దానిపై వ్యాఖ్యానిస్తామని బృందం సభ్యులు చెప్పారు.

Chola Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 1వ అంతస్తు, 'దరే హౌజ్', నం.2, ఎన్.ఎస్.సి. బోస్ రోడ్, చెన్నై-600001
బ్రాంచి చిరునామా: 1వ& 4వ అంతస్తు, శాంతి ప్లాజా, డోర్ నం.59-14-2ఎ, గాయత్రి నగర్, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008.
బ్రాంచి చిరునామా: డోర్ నం.9/84 & 9/86, సర్వే నంబరు: 117-1-2, 2వ అంతస్తు, సన్ ప్లాజా, విజయ బ్యాంక్ రోడ్, గౌరిశంకర్ పురం, గుడివాడ-521301.

స్వాధీనతా ప్రకటన రూల్ 8(1) క్రింద

ఏదైతే, క్రింది సంతకందారు **మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది: 08.03.2023 నాటి డిమాండ్ నోటీసు (రుణ ఖాతా నం.లు యక్స్0హెచ్ఇడిఐవి0000349831 & యక్స్0హెచ్ఇవిఐజె00004305488)** జారీచేసి, రుణగ్రహీతలు: **1. నాగేశ్వర రావు బల్లా,** తండ్రి బల్లా బీరయ్య, నివాసం: ఇ.నం.4-135/4ఎ, కె.ఎస్.టాకీస్ రోడ్, బాపులపాడు (గ్రా& మం), ఆం.ప్ర.-521105. **2. నాగేశ్వర రావు బల్లా,** తండ్రి బల్లా బీరయ్య, కేరాఫ్ మెసర్స్ శాంతి పాడి బిజినెస్, ప్రతినిధియైన దీని **యజమాని: శ్రీ నాగేశ్వర రావు బల్లా,** ఇ.నం.4-135/4ఎ, కె.ఎస్.టాకీస్ రోడ్, బాపులపాడు (గ్రా& మం), ఆం.ప్ర.-521105. **3. నాగేశ్వర రావు బల్లా,** తండ్రి బల్లా బీరయ్య, కేరాఫ్ మెసర్స్ శాంతి డైరిఫారం, ప్రతినిధియైన దీని యజమాని: శ్రీ నాగేశ్వర రావు బల్లా, ఇ.నం.3-3/1, శెరి నరసన్న పాలెం (గ్రా), బాపులపాడు (మం), కృష్ణా (జిల్లా), ఆం.ప్ర.-521105. **4. శ్రీ రంగమ్మ బల్లా** భర్త బల్లా నాగేశ్వర రావు, నివాసం: ఇ.నం.4-135/4ఎ, కె.ఎస్.టాకీస్ రోడ్, బాపులపాడు (గ్రా& మం), ఆం.ప్ర.-521105 అనువారిని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా దానిపై వడ్డీతో 04.03.2023 నాటికి నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **రూ. 1,05,35,342/- (రూపాయలు ఒక కోటి ఐదు లక్షల ముప్పై ఐదు వేల మూడు వందల నలభై రెండు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు **సర్ఫ్యులర్ ఎం.పి.నం.86/2023లో గౌరవ చీఫ్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్, మచిలీపట్నం వద్ద వారిచేత చేసిన తేది: 16 జూన్, 2023 నాటి ఆదేశం ప్రకారం 07 జులై 2023**న ఆస్తిని స్వాధీనంచేసుకొన్నారు.

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌కు** 04.03.2023 నాటికిగల మొత్తాలు **రూ.1,05,35,342/- (రూపాయలు ఒక కోటి ఐదు లక్షల ముప్పై ఐదు వేల మూడు వందల నలభై రెండు మాత్రమే)** మరియు దానిపై వడ్డీని చెల్లించుటకులోబడి ఉంటుంది.

స్థిరాస్తి వివరణ

ఐటెం నం.1: కృష్ణా జిల్లా, కనుమోలె సబ్-రిజిస్ట్రేషన్, బాపులపాడు గ్రామం& మండలం, డోర్ నం.4-34, ఆర్.ఎస్.నం.79/1 పరిధిలో, ల్యాండ్ యొక్క పూర్తి విస్తీర్ణం మరియు దాని పై 233చ.గ.లతో జి+1 భవనము నిర్మాణము. **సరిహద్దులు: తూర్పు:** దయాల ఇజ్రాయిల్‌చే విక్రయించిన ఆస్తి, **దక్షిణం:** 2వ ఐటెం & కత్తుల జాన్సన్ యొక్క ఆస్తి, **పడమర:** అడప ఆదినారాయణ ఆస్తి, **ఉత్తరం:** చెగులూరి వీరయ్య ఆస్తి.

ఐటెం నం.2: 33చ.గ.ల దారి, **సరిహద్దులు: తూర్పు:** కమ్మ విఠల్ రెడ్డి ఆస్తి, **దక్షిణం:** పంచాయత్ బజార్, **పడమర:** కత్తుల జాన్సన్ ఆస్తి, **ఉత్తరం:** ఐటెం నం.1.

తేది:11.07.2023 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం: హనుమాన్ జంక్షన్, కృష్ణా జిల్లా **మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.**

మీకోసం

మినపప్పులో రెండు చుక్కల నూనె వేసి బాగా కలిపి నానబెడితే పొట్టు త్వరగా ఊడుతుంది.

జీవన సౌరభం

పని చేసిన ప్రతిసారీ సత్ఫలితాలు రాకపోవొచ్చు గాని, అసలు ప్రయత్నమే చేయకపోతే ఏ ఫలితమూ రాదు.

మిణుగురులు



మిణుగురు మిణుగురు మిణుగురులు
మినుకు మినుకు మిలమిలలు
తొలకరి వెలుగుల తారకలు
భువికి దిగివచ్చిన సారికలు!

మిణుగురులు వెలుగుల పురుగులు
చీకటిలో మైమరిపించే వెలుగు జిలుగులు
అబ్బురపరిచే రంగుల వెలుగులు
అవనిపై వాలిన పాలపుంతలు!

ఎగిరే రెక్కల దీపాలు
గాలికి ఆరని దీపికలు
భూదేవికి ఇచ్చే హారతులు
వెలిగే మలిగే కాంతులు
మిణుగురులు పొందిన వరాలు!

చీకటిదారుల చిరు దివ్వెలు
చలికాలపు ఆశల చలి కుంపట్లు
మిణుగురులు ఇచ్చే అమూల్య వెలుగులు
వెంటపడుదురు వెలుగులేని ఈర్ష్యపరులు!

పువ్వులోని పరిమళాలు
మిణుగురులోని మినుకు మినుకులు
ఆస్వాదించే మనసుకే ఆనందం
మిణుగురులతో ఆడే బాల్యం భాగ్యమే!

- పి. బక్కారెడ్డి
97053 15250



లెక్క తేల్చండి

చిన్నారులూ... ఇక్కడున్న పట్టికలో రకరకాల బొమ్మలున్నాయి. వాటిని నెంబర్లుగా గుర్తించి గణించాము. చివరి లైన్లో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా మీరు జవాబు రాబట్టండి.

నేను గీసిన బొమ్మ

- జాస్తి హిరణ్మయి,
9వ తరగతి,
ఆంబిటస్ స్కూలు,
విజయవాడ,
ఎన్టీఆర్ జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆ నలుగురూ కలిసి...

సహజంగా మృతదేహాలను ఎత్తడం, అంత్యక్రియలు జరపడం అనేది పురుషులే చేస్తుంటారు. ఆ పనిలో మహిళలు అరుదు. అందులోనూ ఇంట్లో జరగక, బయట ఏ ఉపాధి దొరకగా ఇటువంటి వృత్తి చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో భువనేశ్వర్‌కు చెందిన నలుగురు మహిళలు ఉన్నత ఉద్యోగాలు చేస్తూనే మరోవైపు శవాలకు కర్మకాండలు చేస్తున్నారు. గుర్తు తెలియని మృతదేహాలను ఎత్తడం, దహనం చేస్తూ సమాజసేవ చేస్తున్నారు.

శవాలను పట్టుకోవడం, మోయడం, దహనం చేయడానికి ధైర్యం ఉండాలి. మహిళలు చేయలేరని, సున్నిత మనస్తత్వం గలవారని, భయస్తులన్న ఆలోచన చాలామందిలో ఉంటుంది. కానీ, భువనేశ్వర్‌కు చెందిన మధుస్మిత, మొహంతి,

స్వాగతిక, స్నేహాంజలి మాత్రం ఓ లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేస్తున్నారు. అందుకు తమ జీవితాల్లో ఎదురైనా సంఘటనలే కారణమని చెబుతున్నారు.

కోల్‌కతాలోని ఫోర్టిస్ హాస్పిటల్‌లో నర్సుగా పని చేస్తున్న మధుస్మిత కోవిడ్ సమయంలో తన భర్త ప్రదీప్‌తో కలిసి మృతదేహాల దహన కార్యక్రమంలో పాల్గొనేది. అది తెలిసిన తన స్నేహితులకు ఆమె చేస్తున్న పని పట్ల గౌరవం కలిగింది. మధుస్మిత స్నేహితుల్లో ఒకరు స్నేహాంజలి జర్నలిస్ట్. మెహంతి దుకాణం నడుపేది. స్వాగతిక ఎస్‌బిఐ బ్యాంకు ఉద్యోగి. తామూ ఈ పని చేపట్టాలని నిర్ణయించుకున్నారు. కుటుంబసభ్యులు వద్దు అని వారించడంతో విరమించుకున్నారు. కరోనా సమయంలో వీరు తమ కుటుంబ సభ్యుల్లో ఒక్కొక్కరిని కోల్పోయారు. రక్త సంబంధీకులైనా శవాల దగ్గరకు వెళ్లనీయలేదు. మృతదేహాలను పట్టుకొని ఏడ్చే అవకాశం కూడా లేకుండా పోయింది. దయనీయ పరిస్థితులను చవిచూశారు. దాంతో చనిపోయిన వారికి గౌరవం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఐదు నెలల క్రితం నలుగురు కలిసి ఓ అంబులెన్స్ కొనుగోలు చేశారు. అందులో అనాథ శవాలను, గుర్తుతెలియని మృతదేహాలను ఎత్తివేసి, వాటిని శ్మశానం దగ్గరకు తీసుకెళ్లి దహన సంస్కారాలు చేస్తున్నారు.

రైలు ప్రమాదంలో ...

ఇటీవల జరిగిన కోరమాండల్ రైలు ప్రమాదంలో ఎంతో మంది చనిపోయారు. తీవ్ర గాయాలతో బాధపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఈ నలుగురు స్నేహితులు ఘటన స్థలానికి చేరుకుని తమ వంతు సాయం చేశారు. తమ అంబుల్స్‌లో మృతదేహాలను స్థానిక బహానాగా పాఠశాలకు తరలించారు. గాయపడిన వారికి కటక్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. వారి కుటుంబసభ్యులు వచ్చేవరకూ వారి అవసరాలు తీర్చారు. ప్రమాదం జరిగిన కొన్ని గంటల్లోనే ఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానికులతో కలిసి, కోచ్‌ల ఇనుప శిధిలాల నుండి నాలుగు మృతదేహాలను బయటకు తీశారు. ఒకరి తల పూర్తిగా పగిలిపోయింది. మరొకరి కన్ను బయటకు వచ్చింది. మరో ఇద్దరు తమ అవయవాలను కోల్పోయారు. కాని ఎంతో ధైర్యంగా ఆ సహాయ కార్యక్రమాలు చేపట్టారు. ఆ తర్వాత వారం రోజుల పాటు వీరికి నిద్రపట్టలేదు. ఆ శవాల గుట్ట, క్షత్రగాత్రులు ఆర్తనాదాల దృశ్యాలు కళ్ల ముందు మెదులుతూనే ఉన్నాయి. ఆ విపత్కర పరిస్థితిలో ఈ నలుగురూ క్షతగాత్రులకు అండగా నిబడ్డారు. వారి గాయాలు శుభ్రం చేసి, సపర్యలు చేశారు. రక్తంతో తడిచిన బట్టలను మార్చి, కొత్తవి ధరింపచేశారు. ఆహారం సమకూర్చారు. తినిపించారు. వీరు శవ దహన కార్యక్రమాలు చేస్తున్నారని బంధువులు ఏ శుభకార్యాలకూ పిలవడం లేదు. కొందరైతే వీరు ఎదురయితే దూరంగా పోతున్నారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా మృతదేహాలకు కర్మకాండలు చేయడం మాత్రం ఆపమని ఈ నలుగురు యువతూలూ ముక్తకంఠంతో చెబుతున్నారు.

పిల్లలను హాస్టల్‌కి పంపిస్తున్నారా?

పోటీ ప్రపంచంలో ఉన్నతవిద్య కోసం తల్లిదండ్రులు పిల్లల్ని హాస్టల్స్‌లో ఉంచి చదివించాల్సి వస్తోంది. అప్పటివరకూ అమ్మానాన్నల దగ్గర ఉన్న పిల్లలు ఒక్కసారిగా హాస్టల్‌కు వెళ్లాల్సినప్పుడు వారి ఆలోచనలు రకరకాలుగా ఉంటాయి. ఆ క్రమంలో మానసిక ఒత్తిడికి లోనవుతారు. ఇంట్లోవాళ్లను విడిచి ఉండలేక, హాస్టల్ వాతావరణంలో ఇమడలేమోనని భయాందోళనలకు గురవుతారు. ఈ నేపథ్యంలో వారికి ధైర్యం చెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే.

రమ్య ఇంటర్ మంచి మార్కులతో పాసయ్యింది. పై చదువుల కోసం వేరే రాష్ట్రం పంపించాల్సి వచ్చింది. ఫీజు కట్టి కాలేజీకి దగ్గర్లో ఉన్న హాస్టల్లో చేర్పించారు. ఎప్పుడూ తల్లిదండ్రులను వదిలి వుండని రమ్య కొద్ది రోజులకే హాస్టల్లో ఉండలేనని ఏడుస్తోంది. అక్కడ వాతావరణం అలవాటు లేక ఫోన్ చేసినప్పుడల్లా ఒకటే ఏడుపు. దాంతో చదువు మీద ఏకాగ్రత కుదరలేదు. ఆ గందరగోళంతో వారాంత పరీక్షల్లో మంచి మార్కులు సాధించలేకపోయింది. ఇది తనలో మరింత ఆందోళన రేకెత్తిస్తోంది.

మొదటిసారి హాస్టల్‌కు వెళ్లిన చాలామంది పిల్లలు పరిస్థితి ఇలాగే ఉంటుంది. హాస్టళ్లను బందీఖానాలుగా భావిస్తారు. ప్రేమగా పలకరించేవారు లేరని మధనపడతారు. అలా ఆత్మన్యూనతా భావానికి లోనవ్వకుండా తల్లిదండ్రులే పిల్లలను సిద్ధం చేయాలి. అందుకే పిల్లల్ని ముందు నుంచే మానసికంగా సిద్ధం చేయాలంటున్నారు విద్యావేత్తలు. ఇంటిని విడిచిపెట్టడం వల్ల వారి మనసులో కలిగే భయాందోళనలపై చర్చ జరపాలి. వాటన్నింటికీ సానుకూలంగా స్పందిస్తూనే.. దూరంగా



ఉండి ఎందుకు చదివించాల్సి వస్తోందో కారణాలను వివరించాలంటున్నారు నిపుణులు.

ప్రస్తుత రోజుల్లో తల్లిదండ్రులిద్దరూ పనిచేస్తూ పిల్లల్ని చదివిస్తున్నారు. దాంతో ఎక్కువ సమయం గడపలేకపోతున్నారు. ఈ క్రమంలో పిల్లల మానసిక పరిస్థితి ఎలా ఉంది? వారు ఏమి ఆలోచిస్తున్నారు. ఎలా ఉంటున్నారో పూర్తిగా తెలుసుకోలేక పోతున్నారు. టీనేజి వయస్సు పిల్లలకు అందించాల్సిన ప్రేమ వారికి అందివ్వాలి. వారితో స్నేహం చేయాలి. ఆ వయసులో వచ్చే ఆలోచనలను, వాటి పరిణామాలు వివరించాలి. అవి కూడా సలహాలు, సూచనలుగానే ఉండాలి.

- పిల్లలకు తమ శక్తిసామర్థ్యాలపై నమ్మకం కలిగేలా మాటలు చెప్పాలి. అవే అననుకూల పరిస్థితులను తట్టుకునే ధైర్యాన్నిస్తుంది. మానసికంగా, శారీరకంగా ఎదగాలంటే చిన్నప్పటి నుంచి స్నేహితులతో కలసి చదువుకోవడం, ఆడుకోవడం అలావాటు చేయాలి. అప్పుడే వారి సొంత ఆలోచనలు, నిర్ణయాలు బహిర్గతం చేసే వీలుంటుంది.
- తోటి పిల్లలతో కలసి జీవించడం అంటే సర్దుబాటు చేసుకోవడం, ఇతరులకు సాయం చేయడం, ఒకరికొకరు సహకరించుకోవడం, స్నేహితులతో బలమైన సంబంధాలు ఏర్పరచుకోవడం వంటివి అని చెప్పాలి. ఇప్పటికే హాస్టల్ వాతావరణంలో ఉండి చదువుకుంటున్న పిల్లలతో కొద్ది రోజులు మాట్లాడనీయండి. దాంతో వారికి ఉన్న భయాలు, అనుమానాలు తీరతాయి. వారిపై కొంత నమ్మకం కలుగుతుంది.
- హాస్టల్‌కు పంపే కొన్నిరోజుల ముందు నుంచే నిర్ణీత వేళకు మేల్కొనడం, తమ గది, తమకు సంబంధించిన వస్తువులను స్వయంగా శుభ్రం చేసుకునేలా ప్రోత్సహించాలి. వారికిష్టమైన వస్తువులను, ఆహారాన్ని వారితో తీసుకెళ్లే ఏర్పాట్లు చేయండి. ఎల్లప్పుడూ తల్లిదండ్రులుగా మీ మద్దతు ఉంటుందని భరోసా ఇవ్వండి. మధ్యమధ్యలో వెళ్లి కలిసి మాట్లాడండి.

'ఖుషీ' సెకండ్ సింగిల్ ప్రోమో

హీరో విజయ్ దేవరకొండ, సమంత కలిసి నటిస్తున్న చిత్రం 'ఖుషీ'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకుంది. రోమ్-కామ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా సెప్టెంబర్‌లో రిలీజ్ కానుంది. ఈ క్రమంలో మేకర్స్ ఇప్పటినుంచే బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్‌లు ప్రకటిస్తూ సినిమాపై అంచనాలు నెలకొల్పుతున్నారు. తాజాగా ఖుషీ సెకండ్ సింగిల్ ప్రోమోను చిత్రబృందం విడుదల చేసింది. 'ఆరాధ్య ...' అంటూ సిడ్ శ్రీ రామ్ గాత్రం వింటుంటే ఊహల్లో తేలిపోతున్నట్లు అనిపిస్తుంది. శివ నిర్వాణ సాహిత్యం అందించాడు. ఈ పాట ఫుల్ సాంగ్ జూన్ 12న రిలీజ్ కానుంది. కాశ్మీర్ బ్యాక్‌గ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తుంది. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా లెవల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

డబుల్ ఇస్మార్ట్ ప్రారంభం

నాలుగేళ్ల కిందట వచ్చిన ఇస్మార్ట్ శంకర్ మంచి రికార్డు సృష్టించింది. లవర్ బాయ్ పాత్రలతో మెప్పించిన రామ్ అప్పుడు యాక్షన్ మోడ్‌లో కనిపించాడు. ఇక లైగర్ ఫలితంతో సైలెంట్ అయిన పూరీ జగన్నాధ్ కొన్ని రోజుల కిందట ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ తీస్తున్నట్లు చెప్పి సర్‌ప్రైజ్ చేశాడు. దీనికి డబుల్ ఇస్మార్ట్ అంటూ పేరు కూడా పెట్టేశాడు. తాజాగా ఈ సినిమా ప్రారంభ కార్యక్రమాలు జరిగాయి. దీనికి సంబంధించిన ఫోటోలు మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ సీక్వెల్ సినిమాను కూడా పూరీ స్వీయ నిర్మాణంలో చార్మితో కలిసి రూపొందిస్తున్నాడు. దీనిలో రామ్‌కు జోడీగా మీనాక్షి చౌదరి నటించనుంది. ఇక ఈ సారి మరింత మాస్‌గా, గ్రాండ్ స్కేల్‌లో పాన్ ఇండియా సినిమాగా డబుల్ ఇస్మార్ట్‌ను తెరకెక్కిస్తున్న చిత్రబృందం వెల్లడించింది.

పతాక శీర్షికలకెక్కిన క్లస్టర్ బాంబులు

- **అమెరికాకు నాటో భాగస్వాముల నుంచి వ్యతిరేకత**

వాషింగ్టన్: ఉక్రెయిన్‌కు 80 కోట్ల డాలర్ల గిఫ్ట్ మిలిటరీ హార్డ్‌వేర్ ప్యాకేజి కింద క్లస్టర్ బాంబులను పంపాలని బైడెన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పెంటగాన్ ప్రతినిధి గత వారం వెల్లడించగానే అమెరికాలోని కార్పొరేట్ పత్రికలు సంబరంగా దానిని పతాక శీర్షికలిచ్చి ప్రచురించాయి. అయితే ఆ సంబంర ఎంతో సేపు నిలవలేదు. రష్యాపై క్లస్టర్ బాంబులను ప్రయోగిస్తే దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని నాటో కూటమిలోని పలు దేశాలు అమెరికాను తీవ్రంగా హెచ్చరించాయి. అంతేకాదు, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్, పలు మానవ హక్కుల సంఘాలు, అమెరికాలోని పౌర సమాజం క్లస్టర్ బాంబులు ఉక్రెయిన్‌కు పంపడాన్ని నిరసిస్తూ వీధుల్లోకి వచ్చాయి. అమెరికాకు ఎప్పుడూ తాన తందానా అనే బ్రిటన్ సైతం పెంటగాన్ చర్యను వ్యతిరేకించింది. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ బహిరంగంగానే తన వ్యతిరేకతను తెలియజేశారు. క్లస్టర్ బాంబుల నిరోధక ఒప్పందంపై సంతకాలు చేసిన 123 దేశాల్లో బ్రిటన్ కూడా ఒకటి అని చెప్పారు. క్లస్టర్ బాంబుల తయారీని నిషేధించాలని, వాటి వినియోగాన్ని నిరుత్సాహపరచాలని ఆ ఒప్పందం చెబుతోందని సునాక్ తెలిపారు. క్లస్టర్ బాంబులు పౌరులకు కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు. పేలని బాంబులు సంవత్సరాల తరబడి నేలమీద పడి ఉండి ఏ సమయంలోనైనా పేలవచ్చు అని నిపుణులు పేర్కొంటున్నారు. అమెరికా ఆయుధ పరిశ్రమ లాబీ మాత్రం దీనిపై ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గొద్దని బైడెన్ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తోంది. క్లస్టర్ బాంబులను రంగం మీదికి తేవాలన్న అమెరికా ఆలోచన దాని దుర్బలత్వాన్ని తెలియజేస్తోందని రష్యా వ్యాఖ్యానించింది. వీటిని ప్రయోగిస్తే యూరప్ మరుభూమిగా మారుతుందని నాటోలోని స్పెయిన్, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్ తదితర దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ క్లస్టర్ బాంబులను అమెరికా గతంలో వియత్నాం, లావోస్, కంబోడియా దేశాలపై వేసి సామూహిక మానవ హననానికి పాల్పడింది. 1964-1973 మధ్య 26 కోట్ల క్లస్టర్ బాంబులను అమెరికా ఈ దేశాలపై జారవిడిచింది. వీటిలో 8 కోట్ల బాంబులు వెంటనే పేలకుండా అప్పుడప్పుడు పేలుతూ వచ్చాయి. ఈ బాంబులు ఈ ప్రాంతంలోని అనేక మంది రైతులు, పిల్లల ప్రాణలను హరించాయి. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సులివాన్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ, క్లస్టర్ బాంబులు ఫెయిల్యూర్ రేటు బాగా తగ్గిందని అన్నారు. అమెరికా ఉక్రెయిన్ యుద్ధాన్ని సుదీర్ఘ కాలం కొనసాగించాలని చూస్తోందనడానికి ఈ క్లస్టర్ బాంబుల సరఫరా ఒక నిదర్శనమని, ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పడం దాని అభిమతం కాదని పరిశీలకులు భావిస్తున్నారు.

లక్ష్యసేన్ సాధించెన్..

కెనడా ఓపెన్ సూపర్-500 టైటిల్ కైవసం

కాల్గరీ: భారత యువ షట్లర్ లక్ష్యసేన్ సంచలనం సృష్టించాడు. కెనడా ఓపెన్ సూపర్-500 టైటిల్‌ను కైవసం చేసుకొని ఈ టైటిల్‌ను చేజిక్కించుకున్న తొలి భారత షట్లర్‌గా రికార్డు నెలకొల్పాడు. పురుషుల సింగిల్స్ ఫైనల్లో ఆల్ ఇంగ్లండ్ చాంపియన్, 5వ సీడ్ షి ఫెంగ్(చైనా)ను చిత్తు చేసి విజేతగా నిలిచాడు. తొలి గేమ్ ఆరంభం నుంచే అద్భుతమైన ఆటతో లక్ష్యసేన్ ప్రత్యర్థిని షాక్‌కు గురి చేశాడు. వరుస సెట్లలో జోరు కొనసాగించి 21-18, 22-20తో గెలుపొందాడు. ఈ సీజన్‌లో లక్ష్యసేన్‌కు ఇదే తొలి వరల్డ్ టూర్ టైటిల్. మొత్తమ్మీద రెండో బిడబ్ల్యూఎఫ్ సూపర్ 500 టైటిల్. నిరుడు జనవరిలో లక్ష్యసేన్ ఇండియా ఓపెన్ విజేతగా నిలిచాడు. టైటిల్ గెలిచిన అనంతరం లక్ష్యసేన్ మాట్లాడుతూ.. 'ఈ ఏడాది ఒలింపిక్స్‌కు అర్హత సాధించాలని అనుకున్నా.. కానీ పరిస్థితులు కలిసి రాలేదు. కెనడా ఓపెన్ విజయం నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. కొన్ని మ్యాచుల్లో ఎక్కువ శ్రమ పడాల్సి వచ్చింది. పరిస్థితులు కష్టంగా ఉండేవి. అయితే.. సమయానికి తగ్గట్టు ఆడడం అనేది చాలా ముఖ్యం. కెనడా ఓపెన్‌లో అదే చేశాను' అని తెలిపాడు. లక్ష్యసేన్ ప్రస్తుతం 19వ ర్యాంక్‌లో ఉన్నాడు. సెమీఫైనల్లో 11వ సీడ్ కెంట నిషిమొటో(జపాన్)ను చిత్తు చేసి రెండో బిడబ్ల్యూఎఫ్ సూపర్-500 టైటిల్ ఫైనల్లో అడుగుపెట్టాడు. సెమీస్‌లో లక్ష్యసేన్ 21-17, 21-14తో నిషిమొటోపై గెలుపొందాడు. ఇక మహిళల సింగిల్స్ టైటిల్‌ను టాప్‌సీడ్, జపాన్‌కు చెందిన అకానే యమగుచి చేజిక్కించుకుంది. ఫైనల్లో యమగుచి 21-19, 21-16తో రచనోక్ ఇంటనాన్(థాయ్‌లాండ్)పై వరుససెట్లలో గెలిచి విజేతగా నిలిచింది.

క్వార్టర్స్‌కు జకోవిచ్, మెద్వదెవ్

ప్రి క్వార్టర్స్‌లో ఓడిన సిట్సిపాస్ • వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

లండన్: వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో ఓ సంచలనం నమోదైంది. 5వ సీడ్, గ్రీక్‌కు చెందిన స్టెఫానాస్ సిట్సిపాస్ ప్రి క్వార్టర్స్‌లో ఓటమిపాలవ్వగా.. జకోవిచ్, మెద్వదేవ్ క్వార్టర్‌ఫైనల్‌కు చేరారు. సోమవారం జరిగిన ప్రి క్వార్టర్స్‌లో జకోవిచ్ 7-6(8-6), 7-6(8-6), 5-7, 6-4తో 17వ సీడ్ హుర్కరాజ్(పోలండ్)పై చెమటోడ్చి నెగ్గాడు. 3వ సీడ్ మెద్వదెవ్‌కు జాక్‌పాట్ లభించింది. ప్రి క్వార్టర్స్‌లో మెద్వదెవ్ 6-4, 6-2తో రెండు సెట్లు గెలిచిన అనంతరం లెహెక్కా(చెక్ రిపబ్లిక్) గాయం కారణంగా వైదొలిగాడు. సిట్సిపాస్ 6-3, 6-7(4-7), 6-3, 4-6, 4-6తో అన్‌సీడెడ్ క్రిస్టొఫర్(అమెరికా) చేతిలో పోరాడి ఓడాడు.

ఆంద్రీవా జోరుకు కీస్ బ్రేక్..

16ఏళ్ల ఆంద్రీవా(రష్యా) జోరుకు ప్రి క్వార్టర్స్‌లో బ్రేక్ పడింది. అమెరికాకు చెందిన మడిసన్ కీస్ చేతిలో 3-6, 7-6(7-4), 6-2తో ఆంద్రీవా ఓటమిపాలైంది. దీంతో కీస్ 2015 తర్వాత తొలిసారి వింబుల్డన్ క్వార్టర్‌ఫైనల్లోకి దూసు కొచ్చింది. రైబకినా 4-1 పాయింట్ల ఆధిక్యతలో ఉండగా.. ప్రత్యర్థి హడ్డాడ్ మయియా గాయం కారణంగా మ్యాచ్‌నుంచి వైదొలిగింది. 13వ సీడ్‌గా బరిలోకి దిగిన బ్రెజిల్‌కు చెందిన 27ఏళ్ల హడ్డాడ్.. తొలిసెట్ మధ్యలో గాయపడి ఫిజియోను పిలిచి చికిత్స తీసుకున్నా ప్రయోజనం లేకపోయింది. మరో పోటీలో 2వ సీడ్ రష్యాకు చెందిన సబలెంకా 6-4, 6-0తో 31వ సీడ్, తన దేశానికే చెందిన అలెగ్జాండ్రోవాను చిత్తుచేసింది. అలాగే 6వ సీడ్ జబీర్(ట్యునీషియా) 6-0, 6-3తో 9వ సీడ్ క్విటోవా (చెక్ రిపబ్లిక్)ను ఓడించి క్వార్టర్స్‌లోకి దూసుకొచ్చింది.

మూడోరౌండ్‌కు బొప్పన్న జోడీ

కెరీర్‌లో ఆఖరి గ్రాండ్‌స్లామ్ ఆడుతున్న రోహన్ బొప్పన్న పురుషుల డబుల్స్‌లో మూడోరౌండ్‌లోకి దూసుకెళ్లాడు. 6వ సీడ్ రోహన్ బొప్పన్న-ఎబ్డెన్(ఆస్ట్రేలియా) జోడీ రెండోరౌండ్‌లో 7-5, 6-3తో బ్రిటన్ జోడీని ఓడించి మూడోరౌండ్‌కు చేరింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో బొప్పన్న జోడీ 7-6(5) 3-6, 4-6తో తేడాతో ఇవాన్, లతీషా ద్వయం చేతిలో ఓడింది. ఇక యుకీ, సాకేత్ జోడీ 4-6, 6-4, 4-6 తేడాతో తొలిరౌండ్‌లోని నిష్క్రమించి నిరాశపరించింది.

క్వార్టర్‌ఫైనల్స్

మహిళల సింగిల్స్	పురుషుల సింగిల్స్..
స్వైటెక్(1) × స్విటోలినా	మెద్వదెవ్(3) × క్రిస్టోఫర్
పెగూల(4) × వోండ్రుసోవా	సిన్నర్(8) × రుమన్
జబీర్(6) × రైబకినా(3)	రుబ్లేవ్(7) × జకోవిచ్(2)
కీస్(25) × సబలెంకా(2)	అల్కరాజ్-బెర్రెట్టిని × రూనే-డిమిట్రోవ్(మ్యాచ్‌ల విజేతలు)

యువ క్రికెటర్లకు పెద్దపీట

ఆసియాకప్‌కు కెప్టెన్‌గా యశ్ ధుల్

మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా జోస్యం

ముంబయి: చైనాలోని హాంగ్జూ వేదికగా జరిగే ఆసియా క్రీడల్లో బిసిసిఐ యువ క్రికెటర్లకు పెద్దపీట వేయనున్నట్లు మాజీ టీమిండియా బ్యాటర్, క్రికెట్ విశ్లేషకుడు ఆకాశ్ చోప్రా జోస్యం చెప్పాడు. సోమవారం విడుదల చేసిన ఓ యూ ట్యూబ్ ఛానల్‌లో.. ఆసియా క్రీడలు జరిగే సందర్భంలోనే భారత్‌లో ఐసిసి వన్డే ప్రపంచకప్ ఉన్న దృష్ట్యా యువ క్రికెటర్లతో కూడిన పురుషుల జట్టును పంపాలని బిసిసిఐ యోచిస్తోందని, ఈ క్రమంలో సీనియర్ ఓపెనర్ శిఖర్ ధావన్‌కు మరోసారి మొండిచెయ్యి తప్పన్నాడు. ఈ క్రమంలో ఆసియాకప్ పురుషుల జట్టులో కొత్త ముఖాలను చూడనున్నామని చెప్పుకొచ్చాడు. సీనియర్ క్రికెటర్లు, ఓపెనర్లను కాదనడం ఖాయమని, ఈ క్రమంలో అండర్-19 జట్టు కెప్టెన్ యశ్ ధుల్‌ను కెప్టెన్‌గా, యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్‌లను ఓపెనర్లుగా ఎంపిక చేయనుందన్నాడు. ఆ తర్వాత తిలక్ వర్మ, సాయి సుదర్శన్ మిడిలార్డర్ బ్యాటర్స్‌గా ఎంపికవుతారని, ఐసిసి వన్డే ప్రపంచకప్‌కు శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్ ఓపెనర్ల రేసులో ఉన్నారని, ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్, విరాట్ కోహ్లి మిడిలార్డర్ బ్యాటర్స్‌గా కొనసాగుతారని తెలిపాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68